తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
17 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 260
పేజీలు: 8
వెల రూ.5.00

Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna



## ప్రాంతీయ పార్టీలకు ముప్పు

- కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిదంబరం

**న్యూఢిల్లీ:** బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ప్రాంతీయ పార్టీలకు ముప్పు అని కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిదంబరం అన్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన పార్టీలన్నీ ఇండియా బ్లాక్‌లో ఉండాలని తాను హృదయపూర్వకంగా ఆశిస్తున్నానని చెప్పారు. ఆయన కొత్త పుస్తకం 'ది వాటర్‌షెడ్ ఇయర్-ఇండియా ఏ మార్గంలో వెళ్తోంది 'పై అన్న దానిపై పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జరిగిన చర్చా కార్యక్రమంలో చిదంబరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పీటీఐతో మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమి కమిటీలో తాను లేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ కూటమి భవిష్యత్తు గురించి తాను ఏమీ చెప్పలేనని అన్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాల్లోని నిర్దిష్ట ప్రాంతీయ పార్టీల అస్తిత్వానికి సంక్షోభం కలుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో మిగిలిన పార్టీలన్నీ ఇండియా బ్లాక్‌లో ఉండాలని తాను హృదయపూర్వకంగా ఆశిస్తున్నానని అన్నారు. కాగా, త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్య రామమందిరం ఒక అంశం అవుతుందని చిదంబరం తెలిపారు. అయితే అది నిర్ణయాత్మకమైనదేనా అన్నది కాలమే చెబుతుందని అన్నారు.

## సోనియా గాంధీ ఆస్తుల విలువ రూ.12 కోట్లు..



- ఇటలీలోని తండ్రి ఇంటి ఆస్తిలో వాటా విలువ రూ.27 లక్షలు
- 88 కేజీల వెండి, 1,267 గ్రాముల బంగారం

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆస్తుల విలువ రూ.12 కోట్లు. ఆమెకు సొంత కారు లేదు. తొలిసారి రాజ్యసభకు నామినేషన్ వేసిన సోనియా గాంధీ తన ఆస్తులు, ఇతర వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. మొత్తం ఆస్తులు రూ.12.53 కోట్లుగా ప్రకటించారు. ఇటలీలోని తండ్రి ఇంటి ఆస్తిలో వాటా విలువ రూ.27 లక్షలని తెలిపారు. అలాగే 88 కేజీల వెండి, 1,267 గ్రాముల బంగారం, ఆభరణాలు ఉన్నాయన్నారు. ఢిల్లీలోని డేరా మండి గ్రామంలో వ్యవసాయ భూమి ఉన్నట్లు తెలిపారు. ఎంపీ జీతం, రాయల్టీ ఆదాయం, మూలధన లాభాలు వంటివి తన ఆదాయమని చెప్పారు. తన వద్ద రూ.90,000 నగదు ఉన్నట్లు పేర్కొన్నారు. 2019 నాటి ఎన్నికల అఫిడవిట్‌లో మొత్తం ఆస్తుల విలువ రూ.11.82 కోట్లుగా ఆమె వెల్లడించారు. కాగా, ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న విద్యార్హతల ప్రకారం సోనియా గాంధీ 1964లో సియానాలోని ఇస్టిటుటో శాంటా థెరిసాలో ఇంగ్లీష్, ఫ్రెంచ్‌లో మూడు సంవత్సరాల విదేశీ భాషల కోర్సు పూర్తి చేశారు.



## కుల గణన తీర్మానానికి శాసనసభ ఆమోదం

- కులగణనపై తీర్మానం కాకుండా చట్టం చేయాలి

**: ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**తరంగాలు/ హైదరాబాద్:** రాష్ట్రం కుల గణన కోసం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో తీర్మానం ప్రవేశపెట్టగా.. ఆ తర్వాత సభ్యులందరూ చర్చించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కులగణనపై తీర్మానం కాకుండా చట్టం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణనకు చట్టం చేయాలని సూచించారు. కులగణన తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎంబీసీలను మొదటి గుర్తించినదే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ఎంబీసీలకు మంత్రి మిగతాది 2లో

# 2%లోపు సంపన్నులదే దేశ ప్రగతికాదు

- నైపుణ్యాభివృద్ధితోనే నిజాభివృద్ధి
- ఆకలి, మానవాభివృద్ధి సూచీల్లో ఆఖరే
- 98% పేదల ఆకలి తీరకుంటే ముప్పే
- మోడాల మార్క్ విశ్లేషణ

**డెస్క్:** 2% సంపన్నులదే మొత్తం దేశ ప్రగతి కాదు. ప్రపంచ ఆకలి, మానవాభివృద్ధి సూచీల్లో అట్టడునే ఉన్నాం. ఈ స్థితిలో 98% వున్న పేదల ఆకలి తీరకుంటే ముప్పే. నైపుణ్యాభివృద్ధితోనే దేశ నిజాభివృద్ధి. దేశంలో ఏటికేడు అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. అందుకు అనుగుణంగా కార్మికులకు, ఉద్యోగులకు వేతనాలు పెంచడంలేదు. పనికి తగిన వేతనం కొరవడి, రోజువారీ జీవనానికి డబ్బు సరిపడక బ్రతుకీడ్చుతున్నారు. జనాభాలో 2శాతం లేని సంపన్నుల ఆర్థిక లావాదేవీలను, సంపదనే దేశాభివృద్ధిగా చెప్పుకుంటున్నాం. ప్రపంచ ఆకలి సూచిలో, మానవాభివృద్ధిలో అధిక దేశాల కంటే అట్టడుగునే ఉన్నాం. ఈ నిజాన్ని పాలకులు దాస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పైబడినా,




ప్రభుత్వాల వైఫల్యంతో ప్రజలకు ఆదాయాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే ఉపాధి అవకాశాల్ని సృష్టించబడలేదు. 80శాతానికి పైగా కార్మికులు అసంఘటిత రంగంలోనే ఉన్నారు. వారికీ నెలవారీ జీతాలు అందడం లేదు. ఉత్పాదకత తక్కువ, జీవన భద్రత లేదు. విద్య పెరుగుతున్న ఆధునిక ఆర్థిక వ్యవస్థకు మిగతాది 2లో

## మల్కాజిగిరి టికెట్ భద్రంగా ఉంది



- మల్లారెడ్డి మాస్ కామెంట్స్

**తరంగాలు/హైదరాబాద్:** మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్‌పై మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీతో తమకు పొత్తు ఉన్నా మల్కాజిగిరి ఎంపీ స్థానం తమదేనని తేల్చిచెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్‌కు పొత్తు ఉంటే తమ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఎందుకు మాట్లాడతారని ప్రశ్నించారు. ఆయనతో అయ్యేది లేదు... పొయ్యేది లేదని ఎద్దేవా చేశారు. మల్కాజిగిరి టికెట్ భద్రంగా ఉందన్నారు. తన అల్లుడు, మిగతాది 2లో

## జగన్ రెడ్డీ అసలు సినిమా మొదలైంది

02లో..





### ఎక్సైజ్ పాలసీ విషయంలో ఎలాంటి కుంభకోణం జరగలేదు

- మద్యం కుంభకోణం ముసుగులో అరెస్టు చేయడమే బీజేపీ లక్ష్యం
- ప్రభుత్వాన్ని పడగొట్టడమే వారి లక్ష్యం
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

02లో..



### బీజేపీ వైపు బీఆర్ఎస్ అడుగులు

- ఈ పొత్తుల వ్యవహారంపై ఢిల్లీ స్థాయిలో చర్చ
- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మారిపోతున్న రాజకీయాలు

02లో..



### లాంగ్ డ్రైవ్ కార్స్ ముసుగులో ఆరాచకాలు

02లో..

## దళిత బంధు పథకంపై కీలక ప్రకటన

**తరంగాలు/ హైదరాబాద్:**ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, విధివిధానాలు రూపొందించిన తర్వాతే పథకాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో భట్టి సమాధానమిస్తూ.. ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చినందున ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. కేటాయింపులు చేసినా గత ప్రభుత్వం రూ.17 వేల కోట్ల నిధులు విడుదల చేయడంలో విఫలమైందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ గృహాలు, బడ్జెట్ కేటాయింపులపై భట్టి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతల సూచనలను స్వాగతించిన డిప్యూటీ సీఎం, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని, ఈ క్రమంలోనే టీఎస్‌పీఎస్సీ ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కమిషన్‌కు అవసరమైన సిబ్బందిని నియమించిన తర్వాత నోటిఫికేషన్‌లు జారీ చేస్తామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రూ.7,11,911 కోట్ల బడ్జెట్‌యేతర అప్పులు చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలకు ఇచ్చిన సమాధానంలో, మొత్తం ఆరు హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. పరిమితుల ప్రకారం రుణం తీసుకోవాలన్నారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చాలని చెప్పారు.

# నువ్వా-నేనా...



- అనకాపల్లి ఎంపీ సీటుకి త్రిముఖపోటీ..!
- అనకాపల్లి ఎంపీ స్థానానికి పెరిగిన డిమాండ్

**తరంగాలు/విశాఖపట్నం :** అనకాపల్లి జనసేన-టిడిపి ఎంపీ స్థానానికి త్రిముఖ పోటీ కనిపిస్తున్నది. పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో పలు సేవా కార్యక్రమాలు, ఉద్యమాలు చేస్తూ ప్రజల్లోనే ఉంటూ ప్రధాన సమస్యలపై పోరాడుతున్నయువనేత, మిషన్ కర్షకదేవోభవ జాతీయ అధ్యక్షులు టిడిపి యువనేత ఆడారి కిషోర్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల విజయ్, జనసేనాని అన్నయ్య పార్టీ నాయకులు కొణిదెల నాగబాబు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో కిషోర్, విజయ్ లు లోకల్ క్యాండిడేట్లు కాగా పొత్తుపార్టీ జనసేన నుంచి స్థానికుడిగా కొణతాల రామక్రిష్ణ, కొణిదెల నాగబాబు మాత్రం నాన్ లోకల్. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో లోకల్ ఫీలింగ్ పెద్ద ఎత్తున వస్తుండటంతో ఇపుడు ఉమ్మడి విశాఖజిల్లాలోని అనకాపల్లి ఎంపీ స్థానానికి డిమాండ్ బాగా పెరిగింది. అదే సమయంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటూ పార్టీ ముందు కాస్త ఆర్థిక బలాన్ని చూపిస్తున్న మరో వ్యక్తి పేరు కూడా సామాజిక మాధ్యమల్లో చక్కర్లు కొడుతున్నప్పటికీ ప్రముఖంగా పోటీ మాత్రం ఈ ముగ్గురిలోనే కనిపిస్తున్నది. ఆది నుంచి అనకాపల్లి పార్లమెంటు ఎంపీ సీటుని ఆశిస్తున్న మిగతాది 2లో



## కుల గణన తీర్మానానికి శాసనసభ ఆమోదం

– మొదటి పేజీ తరువాయి

పదవి ఇవ్వాలని, బీసీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీహార్‌లో ఇప్పటికే కులగణన చేస్తే న్యాయపరమైన చిక్కులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖను పెట్టాలని డిమాండ్ చేసిన నేత కేసీఆర్ అన్నారు. అసెంబ్లీలో కులగణనపై పెట్టిన తీర్మానానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. చట్టబద్ధత లేకపోతే కులగణన సఫలం కాదన్న కేటీఆర్.. బలహీన వర్గాలకు న్యాయం జరగాలని అందరికీ ఉందన్నారు. బీసీల డిక్లరేషన్‌లో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధత ఉంటేనే చెల్లుబాటు అవుతుందని.. అప్పుడే కులగణన సఫలం అవుతుందన్నారు. శాసనసభను మరో రెండు రోజులు పొడిగించి.. కులగణనపై బిల్లులు తేవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కులగణనతో పాటు సామాజిక, ఆర్థిక, విద్య అవకాశాల కోసం కుటుంబ సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శాస్త్రీయంగా ప్రణాళిక రూపొందించే క్రమంలో సర్వే ఉంటుందని తెలిపారు. సలహాలు, సూచనలు తీసుకోవడానికి తమకు ఎలాంటి భేషజాలు లేవని తెలిపారు.

## మల్కాజిగిరి టికెట్ భద్రంగా ఉంది

– మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కుటుంబం వేరని... తమ కుటుంబం వేరని చెప్పారు. తన కుమారుడుకి టికెట్ ఇస్తే కుటుంబం అని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని చెప్పారు. తమ యూనివర్సిటీల్లో అక్రమ కట్టడాలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధించాలనుకుంటే తాను ఏం చేయలేనని మల్లారెడ్డి అన్నారు.

## ఎక్సైజ్ పాలసీ విషయంలో ఎలాంటి కుంభకోణం జరగలేదు

**- మద్యం కుంభకోణం ముసుగులో అరెస్టు చేయడమే బీజేపీ లక్ష్యం**

**- ప్రభుత్వాన్ని పడగొట్టడమే వారి లక్ష్యం**

**- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్**



**ఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో అసెంబ్లీలో విశ్వాస తీర్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా సోషల్ మీడియాలో ప్రకటించారు. నిజానికి ఆ పార్టీ ఎమ్మెల్యేలను చీల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. దీంతో సీఎం కేజ్రీవాల్ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సీఎం కేజ్రీవాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు 'ఈరోజు నేను అసెంబ్లీలో విశ్వాస తీర్మానం పెడతాను' అని రాశారు. దీంతో అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై శనివారం చర్చ జరగనుంది. ఈ సందర్భంగా సీఎం కేజ్రీవాల్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తప్పుడు కేసుల్లో ఇరికించి పార్టీలను చీల్చి ప్రభుత్వాన్ని కూల్చడం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను వేటాడేందుకు ప్రయత్నాలు జరిగాయని సీఎం కేజ్రీవాల్ ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ విషయంలో ఎలాంటి కుంభకోణం జరగలేదన్నారు. ఢిల్లీలో మద్యం కుంభకోణం ముసుగులో అరెస్టు చేయడమే బీజేపీ లక్ష్యం అని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను అరెస్టు చేశారు. ప్రభుత్వాన్ని పడగొట్టడమే వారి లక్ష్యమని మండిపడ్డారు. ఈ సభకు మంత్రి మండలిపై విశ్వాసం ఉందని ప్రజలకు చూపించడానికే, మేము విశ్వాస ఓటును ప్రతిపాదించామని సీఎం కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవాలనుకున్న భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు గురువారం లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ప్రసంగానికి చాలాసార్లు అంతరాయం కలిగించారు. ఈ నేపథ్యంలోనే లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగానికి అంతరాయం కలిగించినందుకు ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేలను ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల మిగిలిన కాలానికి సస్పెండ్ చేస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ కూడా ప్రివిలేజెస్ కమిటీకి పంపారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే దిలీప్ పాండే ఈ అంశంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానిని అసెంబ్లీ స్పీకర్ ఆమోదించారు. గురువారం లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగానికి విపక్ష సభ్యులు అంతరాయం కలిగించారు. తద్వారా సభ గౌరవానికి భంగం వాటిల్లిందని దిలీప్ పాండే అసెంబ్లీ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇది దురదృష్టకరం అని, రూల్ బుక్ చదువుతూ విపక్ష సభ్యుల తీరు సభ గౌరవాన్ని దెబ్బతీసిందని, వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గోయల్ పాండే ప్రతిపాదనను ఆమోదించి, ఈ అంశాన్ని ప్రివిలేజెస్ కమిటీకి పంపాలని చెప్పారు. కమిటీ నివేదిక వచ్చే వరకు ప్రతిపక్ష నేత రాంవీర్ సింగ్ బిధూరి మినహా ఏడుగురు బీజేపీ సభ్యులను సభా కార్యకలాపాల నుంచి సస్పెండ్ చేశారు. దీని తర్వాత ఏడుగురు ఎమ్మెల్యేలు మోహన్ సింగ్ బిష్త్, అజయ్ మహావార్, ఓపీ శర్మ, అభయ్ వర్మ, అనిల్ వాజ్‌పేయి, జితేంద్ర మహాజన్, విజేంద్ర గుప్తాలను శాసనసభ నుంచి బయటకు వెళ్లాలని గోయల్ కోరారు. దీనికి నిరసనగా ప్రతిపక్ష నేత బిధూరి సభ నుంచి వాకౌట్ చేశారు. బడ్జెట్ సెషన్ మొదటి రోజు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగానికి పదే పదే అంతరాయం కలిగించినందుకు గోయల్ గురువారం బీజేపీ ఎమ్మెల్యేలను మార్షల్స్ ద్వారా సభ నుంచి బయటకు పంపారు. సక్సేనా తన ప్రసంగాన్ని ప్రారంభించి, విద్యా రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావించినప్పుడు, బీజేపీ ఎమ్మెల్యే, మాజీ ప్రతిపక్ష నాయకుడు విజేంద్ర గుప్తా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన 12 కళాశాలలకు నిధుల సమస్యను లేవనెత్తడం ద్వారా అతన్ని అడ్డుకున్నారని అసెంబ్లీ అధికారులు తెలిపారు.

# 2%లోపు సంపన్నులదే దేశ ప్రగతికాదు

– మొదటి పేజీ తరువాయి

సరిపోవడంలేదు. చాలామంది పిల్లలు పాఠశాల చదువుతోనే ఆపేస్తున్నారు. కలాశాల విద్యార్థుల్లోనూ పనికొచ్చే నైపుణ్యాలు కొరవడు తున్నాయి. తద్వారా కార్మిక, ఉద్యోగుల్లో సగటు ఉత్పత్తి తక్కువవుతోంది. ఇది అభివృద్ధికి అవరోధమైంది. ఆదాయాల్ని పరిమితం చేస్తోంది. తక్కువ వృద్ధి తక్కువ ఉద్యోగాలనే సృష్టిస్తున్నాయి. తక్కువ ఆదాయాలు తక్కువ డిమాండ్‌కే ఉద్దీపన అవుతున్నాయి. క్రమంగా పేదరికంతో నిరంతర కొనసాగే విషవలయంలోకి చేరుతున్నాం. అని ఆర్థిక, విశ్రాంత పరిపాలనా నిపుణులు చెబుతున్నారు. అయితే మన దేశ జనాభ, చైనాను మించింది. పని చేసే వారి సంఖ్యలో 52. 4 కోట్లతో చైనా తరువాత స్థానం మనదే. చైనా జనాభా వయసు మీరుతోంది. రానున్న రోజుల్లో ప్రపంచంలో అతి ఎక్కువ యువత – కార్మికులు మన దేశంలోనే ఉంటారు. జనాభాలో ఎంత ఎక్కువ మంది పని చేస్తుంటే దేశ ప్రజా అవసరాలకు, విదేశీ ఎగుమతులకు అంత ఎక్కువ సరకుల్ని, సేవల్ని ఉత్పత్తి చేస్తారు. కార్మికులు డబ్బు సంపాదిస్తున్నకొద్దీ, వస్తువులు, సేవలకు మరింత డిమాండ్ సృష్టిస్తారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉత్పత్తికి ప్రోత్సాహకమవుతారు. ఇదంతా ఓ వలయంలా అన్ని రకాల నిరంతర అభివృద్ధికి దారితీస్తుంది. చాలా రాష్ట్రాల్లో జీతాలు, పెన్షన్లు, వడ్డీలు తదితర తప్పనిసరి ఖర్చులు పోటీగా విస్తరిస్తున్నాయి. వ్యక్తిగత తాత్కాలిక సంక్షేమ పథకాలతో వ్యయం అదుపు తప్పుతోంది. మౌలిక వసతులపై పెట్టుబడికి అవసరమైన డబ్బు మిగలడంలేదు. కొన్ని రాష్ట్రాలు మెరుగ్గా పనిచేసి కొత్త పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. వృద్ధికి తోడ్పడుతున్నాయి. అయితే మితిమీరిన నియంత్రణ, అసంబద్ధ విధానాలు, అవినీతి అభివృద్ధిని కుంగదీస్తున్నాయి. కార్మిక చట్టాలు, విధానాలన్నీ రక్షణ ముసుగులో ఉపాధి కల్పనను నీరుగార్చాయి. పాలన నిర్వహణ, నియంత్రణల్లో చాలామేర సమాజాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించటానికి ఉపయోగించడంలేదు. లంచాలు దండుకోవడానికి, వ్యాపారులను వేధించే వనరుగా మారాయి. కాలం చెల్లిన విధానాలు, ప్రభుత్వ నియంత్రణ, గుత్తాధిపత్యం రాజ్యమేలిన గత వారసత్వంగా మోస్తున్న ఆలోచనా విధానం మనకు అవరోధాలవుతున్నాయి. నిజమైన పోటీని, వినియోగదారుల ఎంపిక స్వేచ్ఛని, అభివృద్ధిని అణగదొక్కుతున్నాయి. ఇకనైనా యువతకు ఉద్యోగాలనిస్తామని, భ్రమల్లో ముంచడం పాలకులు మానాలి. వ్యక్తులు వ్యక్తిగతంగా చేసుకోలేని పనులను, సమాజ ఉమ్మడి అవసరాలుగా కలిపి ప్రభుత్వ యంత్రాంగంచే తీర్చాలి. చట్టబద్ధపాలన, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను మరింత సమర్థంగా ప్రజలకు అందించాలి. విద్యలో బడిఈడు పిల్లల సంఖ్య తగ్గుతోంది. అత్యధిక రాష్ట్రాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుండగా ఇంకా ఎక్కువమంది ఉపాధ్యాయులను నియమించడం వృథా ఖర్చే. విద్యార్థుల అవగాహన, నైపుణ్యాలను పెంచాలి. ప్రభుత్వంలో చాలామంది ఉద్యోగుల్లో అత్యధికులు పన్నుల డబ్బు నుంచి తీసుకుంటున్న జీతాలకు తగ్గ సేవలు అందించటం లేదు. ఈ స్థితిలో ప్రభుత్వాన్ని ఆలోచన, ప్రణాళికతో పునర్నిర్మించాలి. ఇవేవి చేయకుండా విస్తరింపచేస్తే నష్టమే. జనాభాపరంగా అందివచ్చిన అధిక యువత – కార్మిక శక్తి – ఆర్థిక అవకాశం నుంచి లాభం పొందాలి. ఇందుకోసం కార్మికులకు ఉత్పాదకతను పెంచుకునే నైపుణ్యాలను పెంచాలి. సురక్షిత వాతావరణం కల్పించటానికి, వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం తన పని సవ్యంగా చేయాలి. చట్టబద్ధపాలన అందించాలి. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు తగిన పటిష్ఠ మౌలిక వసతుల్ని నిర్మించాలి. ఉత్పాదకతను పెంచేందుకు ప్రజలందరికీ మంచి ప్రమాణాల ఆరోగ్యాన్ని, నైపుణ్యాల్ని మెరుగుపరచేందుకు నాణ్యమైన విద్యను అందించాలి. పెట్టుబడులు, ఉద్యోగాల సృష్టి, ఆర్థికాభివృద్ధికి సానుకూల వాతావరణాన్ని ఏర్పరచాలి. ఇందుకోసం ఆర్థిక స్వేచ్ఛను, అర్థవంతమైన, సులభంగా అమలు చేయగల నియంత్రణ, పన్నులు, ఇతర ప్రోత్సాహకాలు, వాణిజ్య విధానాలను అమలు చేయాలి. జీవన వ్యక్తిత్వ వికాస జ్ఞాన – విద్య నైపుణ్యాలు, మౌలిక వసతులు, చట్టబద్ధపాలన, ఆరోగ్య, ఆర్థిక ప్రగతి, ఉపాధిని సృష్టించటమే లక్ష్యంగా పని చేయాలి. అప్పుడే పనిచేసే జనాభాపరంగా మనకున్న ఆర్థిక సానుకూలత పేదరికాన్ని అంతం చేసి, అభివృద్ధిని పెంచేందుకు తోడ్పడుతుంది. లేదంటే మరింత పేదరికం పెరిగే ముప్పు పొంచి ఉంది. ఈ స్థితిలో ఆర్థిక, విశ్రాంత పరిపాలనా నిపుణుల హెచ్చరికలను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలి. నైపుణ్యాభివృద్ధితోనే దేశ నిజాభివృద్ధి జరుగు తుంది. అని పాలకులు గ్రహించాలి.

# నువ్వా-నేనా...

– మొదటి పేజీ తరువాయి

ఆడారి కిషోర్ కుమార్ పార్టీలోని అందరు సీనియర్ నాయకులతోపాటు అధినేత చంద్రబాబుని సైతం స్వయంగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ ఢిల్లీస్థాయిలో పనిచేస్తూ వస్తున్నారు. అదే సమయంలో ఇటీవల మాడుగుల మండలంలో జరిగిన టిడిపి కదిలిరా సభలో నేరుగా అయ్యన్నపాత్రుడు చంద్రబాబుని స్టేజి మీద నుంచే తన కొడుక్కు కి ఎంపీ సీటు ఇవ్వాలని కోరారు. వీరిద్దరి మధ్యలో ఈసారి అనకాపల్లి నుంచి నాగబాబు పోటీ చేస్తారనే ప్రచారం, దానికి అనుగుణంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశాలు జరుపుతుండటం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. అనకాపల్లి సీటు తనకు ఇవ్వాలని..లేని పక్షంలో చింతకాలయ విజయ్ కి ఇచ్చినా తాను శ్రమించి పనిచేస్తానని కిషోర్ కుమార్ అయ్యన్నపాత్రుడినే అభ్యర్థించారు. అంతేకాకుండా చంద్రబాబు అరెస్టు అయిన సమయంలో అనకాపల్లి జిల్లాలోని అన్ని నియోజవకర్గాల్లో డెమెక్రసీ ఇన్ డేంజర్, సేవ్ డెమెక్రసీ పేరటి సుమారు 54 రోజుల పాటు ఉద్యమాలు చేశారు. చంద్రబాబు జైల్లో ఉన్న అన్నిరోజులూ కిషోర్ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసంఘాలు, అన్ని రాజకీయపార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించారు. అంతేకాకుండా ఇంటర్నేషన్ క్రికెట్ స్టేడియం, విమానాలు, రైళు,, ఢిల్లీ వేదిక గా కూడా తన గళాన్ని బలంగా వినిపించారు. అయితే చాలా కాలంగా పార్టీలో సీనియర్ నేతగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, మంత్రిగా, ఎంపీగా గెలిచి పార్టీని అభివృద్ధి చేశానని..తన తరువాత తన వారసుడికి సీటు ఇవ్వడం ద్వారా పార్టీని మరింత అభివృద్ధి చేస్తాని అయ్యన్నపాత్రుడు సైతం తన డిమాండ్ ను పార్టీ ముందు ఉంచుతున్నారు. ఇదే సమయంలో పశ్చిమగోదావరి జిల్లాకి చెందిన ఒక ట్రస్టు సభ్యుడు వీరిద్దరికంటే తాను ఆర్థికంగా బలంగా ఉన్నానని, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను గెలిపించుకుంటానని ప్రచారం చేసుకుంటూ.. తనకే ఎంపీ సీటు ఖరారు అయిపోయిం దని కూడా ప్రచారం చేస్తున్నారు. అయితే ఆడారి కిషోర్ కుమార్ కి సామాజిక బలం ఎక్కువగా ఉండటం, గతంలో బీజేపీ లాంటి పార్టీలో పనిచేసి ఉండ టం, స్థానికు కావడంతో అటు అధికార పార్టీ, కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నట్టు తెలిసింది. అయితే టిడిపిలో చేరిన తరువాత పతాక స్థాయిలో కార్యక్రమాలు చేస్తూ, ప్రజల్లోనే ఉంటూ తన పోరాటాన్ని కొనసాగిస్తున్న ఈయన పార్టీ ఏం చేసినా తాను శిరసా వహిస్తానంటూ తన పనిచేసుకొని వెళుతున్నారు. దీనితో ప్రస్తుతం పార్టీ అధిష్టానం ఈ మూడు పేర్లు పరిగణలోకి తీసుకొని బేరీజు వేస్తున్నాయి. ప్రస్తుతం అధికార వైఎస్సార్సీపీ సామాజిక బలం ఉన్న నాయకులను రంగంలోకి దించడం ద్వారా అనకాపల్లి ఎంపీ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని చూస్తున్నది. అదే సమయంలో జనసేన సీనియర్ నేత కాకపోయినా ఇటీవలే పార్టీలోకి చేరిన కొణతాల రామక్రిష్ణనైనా సామాజికంగా బేరీజు వేస్తూ ఎంపీగా దించాలని యోచిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గర పడటం టిడిపిలో ఇంకా ఎమ్మెల్యే స్థానాలే ఖరారు కాకపోవడం, ఎంపీ స్థానానికి బలమైన పోటీ ఉండటంతో అనకాపల్లి జిల్లాలో పరిస్థితి ఎలా ఉండబోతుందనేది విశ్లేషకులు సైతం అంచనాలు వేస్తున్నారు. అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, సొంతపార్టీ నిర్వహిస్తున్న సర్వేలో సైతం ఈ మూడు పేర్లనే ప్రస్తావిస్తుండటం విశేషం. అధికార పార్టీ, వారి గ్రౌండ్ నెట్వర్క్ లలో కూడా ఈ మూడు పేర్లకు డిమాండ్ ఉండటంతో అటు కొందరు సీనియర్లు కూడా సీటు గవర సామాజిక వర్గానికి ఇవ్వడం ద్వారా పైచేయి సాధించడానికి అవకాశం వుంటుందనే విషయంలో కాస్త సీరియస్ గానే ఆలోచిస్తున్నట్టు కనిపిస్తున్నది. కౌన్ బనేగా అనకాపల్లి ఎంపీ సీటు ఈ ముగ్గురిలో ఎవరిని వరిస్తోందో.. లేదంటే ఆర్దికంగా బాలంగా ఉన్నట్టు ప్రచారం చేసుకుంటున్న నాన్ లోకల్ ట్రస్ట్ నిర్వాహకుడికి వస్తుందో లేదంటే ఇటీవలే పార్టీలో చేరిన కొణతాల రామక్రిష్ణను వరిస్తుందోననేది మరికొద్ది రోజుల్లోనే తేలిపోనుంది..!

## జగన్ రెడ్డీ అసలు సినిమా మొదలైంది

**అమరావతి:** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోసారి ట్విట్టర్ వేదికగా విరుచుకుపడ్డారు. జగన్‌రెడ్డి సినిమా అయిపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. రాజధాని ఫైల్స్ సినిమాను ఆపేందుకు జగన్ శతవిధాలుగా ప్రయత్నించారని.. కానీ హైకోర్టులో ఆ ఆటలు సాగలేదన్నారు. ప్రజలందరూ థియేటర్‌కి వెళ్లి సినిమా చూడాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**– చంద్రబాబు ట్వీట్ ఇదే..**


"జగన్ రెడ్డి నీ సినిమా అయిపోయింది. అసలు సినిమా ఇప్పుడు మొదలవుతుంది. కాస్కో. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి ఒక ప్రాంతంపై కక్ష కట్టి అది కూడా రాష్ట్ర రాజధానిపై పగ బట్టి సర్వ నాశనం చేసిన ప్రాంతం అమరావతి. ఇది ఒక చారిత్రాత్మక విషాదం. దీని కోసం కులాల కుంపట్లు రాజేశాడు. విష ప్రచారాలు చేయించాడు... అధికారం బలం మొత్తాన్ని ఉపయోగించి ఉద్యమకారులను చిత్ర హింసలకు గురి చేశారు. ఈ కుట్రలకు దారుణాలకు అద్దం పట్టిన చిత్రం "రాజధాని ఫైల్స్". జగన్ క్రూరత్వానికి, వైసీపీ విధ్వంసానికి నాశనమైన ఒక రాజధాని. దాని కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు కళ్లకు కట్టింది చిత్రం. అందుకే ఈ చిత్రం విడుదలను ఆపడానికి జగన్ శత విధాలా ప్రయత్నించాడు. కానీ కోర్టు ఆ ఆటలను సాగనివ్వలేదు. సినిమా ప్రదర్శనకు అనుమతి ఇచ్చింది. తెలుగు ప్రజలం దరూ థియేటర్లకు వెళ్లి ఈసినిమా చూడండి.. వాస్తవాలు తెలుసుకోండి" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# బీజేపీ వైపు బీఆర్ఎస్ అడుగులు



**తరంగాలు/హైదరాబాద్:** తెలంగాణలో బీజేపీతో పొత్తుకు సంబంధించి గులాబీ దళపతి కేసీఆర్ ఇప్పటికే ఇండికేషన్స్ ఇచ్చారా? అంటే.. పొలిటికల్ సర్కిల్‌లో అవుననే సమాధానం బలంగా వినిపిస్తోంది. గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్–బీజేపీ పొత్తు వ్యవహారంపై తెలంగాణలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. గులాబీ పార్టీ కీలక నేతలు సైతం ఇదే విషయంపై తమ కేడర్‌కు ఇండికేషన్స్ ఇస్తున్నారట. దీంతో ఎన్నికల ముంగిట.. ఈ అంశం ప్రధానాంశంగా మారింది. మరి ఈ పొత్తు వ్యవహారంలో ఎంత విషయం ఉందో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణ రాజకీయాలే కాదు.. దేశ రాజకీయాలు కూడా మారిపోతున్నాయి. ఇప్పటి వరకూ ఉప్పూ నిప్పులా ఉన్న బీజేపీ–బీఆర్ఎస్ పార్టీలు మిత్ర పక్షాలుగా మారనున్నాయనే టాక్ బలంగా వినిపిస్తోంది. బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ అడుగులు వేస్తోందని సమాచారం. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కమలం పార్టీతో గులాబీ దళపతి జట్టు కట్టేందుకు సిద్ధమయ్యారట. ఈ పొత్తుల వ్యవహారంపై ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయట. ఇదే విషయమై పార్టీ నేతలకు కేసీఆర్ ఇప్పటికే ఇండికేషన్ ఇచ్చారట. ఇటీవల జరిగిన పార్టీ కీలక నేతల సమావేశంలోనూ పొత్తుల అంశాన్ని కేసీఆర్ ప్రస్తావించారట.విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉంటుందా? అని పార్టీ నేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు గులాబీ బాస్. అయితే, పార్టీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారట. మైనార్టీ ఓట్లు చేజారిపోతాయని కేసీఆర్ సైతం ఆందోళన వ్యక్తం చేశారని పార్టీ వర్గాల సమాచారం. ఈ క్రమంలోనే.. బీజేపీ–బీఆర్ఎస్ పొత్తుపై అసెంబ్లీ లాబీల్లో జోరుగా చర్చ జరుగుతోంది. బీజేపీతో పొత్తు ఉంటుందేమోనని మెజార్టీ ఎమ్మెల్యేలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే బీజేపీ–బీఆర్ఎస్ పొత్తుపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య




**తరంగాలు/హైదరాబాద్:** తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నియామకమయ్యారు. చైర్మన్‌తో పాటు సభ్యులుగా ఎం రమేశ్, సంకేపల్లి సుదీర్‌రెడ్డి, నెహ్రూనాయక్ మాలోత్‌ను నియమిస్తూ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. సిరిసిల్ల రాజయ్య వరంగల్ (ఎస్సీ) పార్లమెంట్ స్థానం నుంచి 15వ లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**తరంగాలు/ కదిరి మండలం :** వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను తొలగించుకోవాలనుకున్నారు. హత్య చేసి పెట్రోల్ బంక్ వద్ద తగలబెట్టారు. సగం కాలిన మృతదేహాన్ని సంచిలో వేసుకొని చెరువులో పడేసి చేతులు దులుపుకున్నారు. ప్రియుడితో కలిసి సొంత భార్య తన భర్తను హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం సున్నపుగుట్ట తండాకు చెందిన ఖాదర్ బాషా ఐచర్ వాహన డ్రైవర్. ఖాదర్ బాషాకు భార్య గులాబ్ జాన్, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఖాదర్ భాషా?కు కదిరి పట్టణం నిజాంవలి కాలనీకి చెందిన బాబ్జాన్ అనే వ్యక్తితో స్నేహం కుదిరింది. తరచూ ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో ఖాదర్ బాషా భార్య గులాబ్ జాన్, బాబ్జాన్?ల మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధానికి దారితీసింది. వీరిద్దరి సంబంధాన్ని తెలుసుకున్న ఖాదర్ బాషా భార్యను మందలించాడు. అయినా ఆమెలో మార్పు కనిపించలేదు. దీంతో ఖాదర్



బాషా దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. భర్త ఖాదర్ బాషాను ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని గులాబ్ జాన్, ప్రియుడు బాబ్జాన్ నిర్ణయించుకున్నారు. గత నెల 31న మద్యం మత్తులో ఉన్న ఖాదర్ బాషాను హత్యచేశారు. మృతదేహాన్ని ప్లాస్టిక్ సంచిలో ఉంచుకుని ద్విచక్ర వాహనంపై కదిరి మండలం కారెడ్డిపల్లి సమీపంలోని వాగు వద్దకు తీసుకెళ్లారు. అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న పెట్రోలును ఖాదర్ బాషాపై పోసి తగలబెట్టారు. మృతదేహం పూర్తిగా కాలకపోవడంతో సగం కాలిన శవాన్ని ప్లాస్టిక్ సంచిలో వేసుకుని దగ్గరలోని చెరువులో పడేసి ఇంటికి చేరుకున్నారు. అనంతరం ఏమి ఎరగనట్టు తన భర్త ఖాదర్ బాషా డ్రైవింగ్?కు వెళ్లి తిరిగి రాలేదంటూ భార్య గులాబ్ జాన్ కదిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రస్తుత టెక్నాలజీ ఆధారంగా భర్త ఖాదర్ బాషా ఫోన్ లొకేషన్ ద్వారా కేసును ఛేదించారు. మృతుడి సెల్ ఫోన్ సున్నపుగుట్టతండా పరిసరాల్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సెల్ ఫోన్ లొకేషన్?లో కదలికలు లేకపోవడంతో పోలీసులకు మృతుడి భార్యపై అనుమానం కలిగింది. ఆమెను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది.



## సూర్యప్రభవాహనంపై శ్రీ కోదండరామస్వామి కటాక్షం

**తరంగాలు/తిరుపతి:** తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం సూర్యప్రభవాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి 11 గంటల వరకు సూర్యప్రభవాహనంపై శ్రీ కోదండరా మస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. అదేవిధంగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ చలపతి, శ్రీ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌పై హాట్ కామెంట్స్



**తరంగాలు/ అనకాపల్లి :** ఏపీలో రాక్షస పాలన పోయే విధంగా జనసేన – టీడీపీ కూటమి ముందుకు సాగుతాయని జనసేన నాయకుడు నాగేంద్రబాబు అన్నారు. శుక్రవారం నాడు అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో వైసీపీ పాలనలో దాడులు పెరిగిపోయాయని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు జనసేన– టీడీపీ నేతలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రెండు పార్టీల్లోని నేతలు జగన్ ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నించాలని అన్నారు. అనకాపల్లి జిల్లాలో సమస్యలపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నానని తెలిపారు. ఉత్తరాంధ్ర తిరిగే విధంగా ప్రస్తుతం ఇక్కడే ఉంటానని చెప్పారు.

## డీఎస్సీ నోటిఫికేషన్‌పై అత్యవసర విచారణ



**తరంగాలు/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌పై హైకోర్టులో అత్యవసర విచారణ జరిగింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ధర్మాసనం ముందు పిటిషన్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ విచారణకు అనుమతి కోరారు.. ఎస్‌జీటీ టీచర్ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను కూడా అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమని పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదిస్తున్నారు. బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన పది లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని న్యాయవాది తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం.. ఎన్సీటీఈ నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల ప్రక్రియ చేపట్టిందని పిటిషనర్ వెల్లడించారు. తప్పులతడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాది మంది జీవితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటోందని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషన్‌పై అత్యవసర విచారణ సోమవారం చేపడతామని ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది..

## విద్యార్థిని బెదిరించి లక్షల్లో దోపిడీ చేసిన పోలీసులు



**తరంగాలు/ ముంబై:** రిచ్ ఫ్యామిలీకి చెందిన విద్యార్థితో పరిచయం పెంచుకున్న పోలీసులు, మరికొందరు కలిసి అతడ్ని కేఫ్‌కు రప్పించారు. అక్కడ అతడి జేబులో డ్రగ్స్ ఉంచారు. కేసు నమోదు చేస్తామని బెదిరించి రూ.20 లక్షలు డిమాండ్ చేశారు. ఆ యువకుడి నుంచి సుమారు రూ.5 లక్షలు వసూలు చేశారు. ఈ విషయం బయటపడటంతో ఇద్దరు పోలీసులతో సహా ఆరుగురిపై కేసు నమోదు చేశారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పింప్రి–చించ్‌వాడ్‌కు చెందిన 19 ఏళ్ల విద్యార్థితో కొందరు వ్యక్తులు పరిచయం పెంచుకున్నారు. ఆ యువకుడి నమ్మకాన్ని పొందడంతోపాటు వివరాలు తెలుసుకున్నారు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన వ్యక్తి అని గ్రహించారు. బెదిరించి డబ్బులు వసూలు చేయాలని ప్లాన్ వేశారు. కాగా, ఆ వ్యక్తులు విద్యార్థిని ఒక కేఫ్‌కు పిలిచారు. అక్కడ అతడి జేబులో డ్రగ్స్ ప్యాకెట్ ఉంచారు. ఇద్దరు పోలీసులు ఆ యువకుడ్ని తనిఖీ చేశారు. డ్రగ్స్ కలిగి ఉన్న అతడిపై కేసు నమోదు చేస్తామని బెదిరించారు. రూ.20 లక్షలు ఇవ్వాలని బెదిరించారు. ఆ విద్యార్థి రూ.4.98 లక్షలు వారి బ్యాంకు ఖాతాకు బదిలీ చేశాడు. మరోవైపు ఆ యువకుడు దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## మనిషిని చంపిన సింహం..

**తరంగాలు/ తిరుపతి :** తిరుపతి జూ పార్క్ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లిన సందర్శకుడిని సింహం దాడి చేసి చంపడంతో జూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎన్‌క్లోజర్ దగ్గరకు విజిటర్స్ వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే సింహాలు ఉన్న లయన్ ఎన్‌క్లోజర్‌ను మూసివేశారు. అలాగే వ్యక్తి మృతికి కారణమైన సింహాన్ని నైట్ హౌస్‌లోనే ఉంచేశారు. రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గుర్జార్ గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి తిరుపతికి వచ్చాడు. మధ్యాహ్న సమయంలో శ్రీవేంకటేశ్వర జూపార్క్‌కు వెళ్లిన ప్రహ్లాద్.. సిబ్బంది వారిస్తున్నా వినకుండా సింహాల ఎన్‌క్లోజర్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించాడు. కానీ తాళాలు వేసి ఉండటంతో మొదటి గేటు ఎక్కి లోపలికి దూకాడు. జూలో మూడు సింహాలు ఉండగా.. వాటిలో దుంగాపూర్ అనే సింహం అతనికి 100 మీటర్ల దూరంలో కనిపించింది. దాన్ని చూసి ప్రహ్లాద్ గట్టిగా అరిచాడు. సింహం తనవైపు చూడగానే తొడగొట్టి



పిలిచాడు. ప్రహ్లాద్‌ను చూడగానే సింహం వేగంగా అతని వైపు పరిగెత్తుకు వచ్చింది. సింహం తనవైపు రావడంతో భయపడిపోయిన ప్రహ్లాద్ వెంటనే.. పక్కనే ఉన్న చెట్టు ఎక్కేందుకు ప్రయత్నించాడు. కానీ కంగారులో కాలుజారి కిందపడిపోయాడు. ఆ వెంటనే ప్రహ్లాద్ దగ్గరకు వచ్చిన సింహం.. అతని మెడను నోటితో పట్టుకుని వంద మీటర్లకు పైగా దూరం లాక్కెళ్లింది. ఇది గమనించిన సిబ్బంది పరుగున వచ్చి సింహాన్ని బోనులో బంధించాడు. కానీ అప్ప టికే సింహం మెడ పట్టుకుని కొరకడంతో ప్రహ్లాద్ అక్కడిక్కడే మరణించాడు.

## సముద్ర గస్తీ విమానాల కొనుగోలుకు ఆమోదం

**డెస్క్ :** దేశ భద్రతే ప్రథమ కర్తవ్యంగా రక్షణ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 15 సముద్ర గస్తీ విమానాలు కొనుగోలుకు ఆమోదం తెలిపింది. నావికా దళానికి తొమ్మిది, తీర రక్షక దళానికి ఆరు సముద్ర గస్తీ విమానాలు కేటాయించింది. ఈ ప్రతిపాదనలో పేర్కొన్న విమానాలు ఇండియాలోనే తయారవుతుండటం విశేషం. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వీటిని తయారు చేస్తోంది. –295 విమానాల ఆధారంగా వీటిని రూపొందిస్తున్నారు. మేక్ ఇన్ ఇండియా చొరవతో స్వదేశీ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విమానాల్లో రాడార్లు, సెన్సార్లు




ఉంటాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ ద్వారా వీటిని నిర్వహించనున్నారు. భారత వైమానిక దళం ఇటీవల స్పెయిన్‌లో తయారు చేసిన మొదటి –295 విమానాన్ని ప్రవేశపెట్టింది.

## లాంగ్ డ్రైవ్ కార్స్ ముసుగులో ఆరాచకాలు



**తరంగాలు/ హైదరాబాద్ :** అద్దెకు కార్లను అందించే లాంగ్ డ్రైవ్ కార్స్ నిర్వాహకుల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. బాధితులను బంధించి చావబాదిన ఘటనలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. చేస్తే తమ దగ్గర ఉద్యోగం చేయాలి.. లేదంటే చావు దెబ్బలు తినాలి.. ఇదే లాంగ్ డ్రైవ్ కార్స్ తీరు. ఉద్యోగం పేరుతో అభం శుభం తెలియని యువతులను మభ్యపెట్టి లోబర్చుకుంటారు. అడ్డు చెబితే వేధింపంలు చిత్రహింసలు, యువకుల పరిస్థితి మరీ దారుణం. మాట వినకపోతే చచ్చేట్టు కొడతారు. బాధితులు బయటకు వచ్చి చెప్పటానికి భయం తో వణికిపోతున్నారు అంటే పరిస్థితి వారి అర్థంచేసుకోవచ్చు. లాంగ్ డ్రైవ్ కార్స్ యజమాని కొప్పుల హరిదీప్ రెడ్డి నిర్వాకం చూసి పోలీసు ఉన్నతాధికారులు సైతం షాకవుతున్నారు. లాంగ్ డ్రైవ్ కార్స్.. ఈ పేరు వినగానే ప్రతి ఒక్కరికీ కార్లను అద్దెలకు అందించే సంస్థ అనే విషయం గుర్తొస్తుంది. కానీ వ్యాపారం ముసుగులో లాంగ్ డ్రైవ్ కార్స్ నిర్వాహకుల దారుణాలు, ఉద్యోగులను బంధించి దాడి చేసిన ఘటనతో బయటపడ్డాయి. లాంగ్ డ్రైవ్ కార్స్ హైదరాబాద్ మహానగరం శివారు మేడిపల్లి బ్రాంచ్‌లో డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌గా పనిచేస్తున్న ఉద్యోగులు కొందరు జీతాలు సరిపోక జాబ్‌లు వదులుకున్నారు. అలా లాంగ్ డ్రైవ్ కార్స్ నుంచి బయటకు వచ్చిన ఉద్యోగులు తమ సొంతంగా స్టార్టప్ కు ప్లాన్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న లాంగ్ డ్రైవ్స్ కార్ ఓనర్ కొప్పుల హరిదీప్ రెడ్డి.. గత ఉద్యోగులంతా కొత్తగా పెడుతున్న స్టార్టప్ కంపెనీపై దాడి చేశాడు. దాదాపు ముప్పై మంది అనుచరులతో కలిసి 8 మంది ఉద్యోగులపై దాడికి తెగబడ్డారు. చేతికి దొరికిన వస్తువులతో చావబాదాడు. మేడిపల్లిలోని పలు ప్రాంతాలు తిప్పుతూ రాత్రి రెండు మూడు గంటల వరకు అమ్మాయిలను, అబ్బాయిలను బంధించి కొట్టారు. కాగా, ఇప్పటికీ తేజ అనే యువకుడి ఆచూకీ లభించకపోవడంతో వారి చెర నుండి బయటపడి బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

## కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి అస్వస్థత..



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వాద్రా అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. అందువల్ల తాను శుక్రవారం (ఫిబ్రవరి 16) ఉత్తరప్రదేశ్‌లోని చందౌలిలో జరిగే భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనలేకపోతున్నట్లు తన 'ఎక్స్ (ట్విటర్)' ఖాతాలో వెల్లడించారు. 'ఉత్తరప్రదేశ్‌లో జరగబోయే భారత్ జోడో న్యాయ యాత్ర కోసం ఎంతగానో ఎదురుచూశా. కానీ అనారోగ్యం వల్ల ఈరోజే ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. కోలుకున్న వెంటనే నేనూ యాత్రలో పాల్గొంటా' అని ఆమె పోస్ట్ ప్రకటించారు. కాగా మణిపుర్ నుంచి ముంబయి వరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ యాత్ర' చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బిహార్ మీదుగా సాగుతున్న ఈ యాత్ర శుక్రవారం రాత్రికి ఉత్తరప్రదేశ్ చేరనుంది. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌తో పాటు ప్రియాంక కూడా పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ ఇదివరకే ప్రకటించింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
శనివారం, 17-02-2024

## రథ సప్తమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నా బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి:** రథసప్తమి పండుగ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో పతంజలి యోగ సాధకులచే నిర్వహించిన రథ సప్తమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ సమక్షంలో 30 మంది యోగ సాధకులచే సూర్య నమస్కారాలు చేయించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** బదిలీపై ఖమ్మం ఎసిపిగా వచ్చిన రమణమూర్తి పోలీస్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం టౌన్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన ఎస్వీ. రమణమూర్తి శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## కార్మికుల్ని కట్టు బానిసలుగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**తరంగాలు/కేసముద్రం:** దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పై జరుగుతున్న దాడిని నరేంద్ర మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారని రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని తుంగలో తొక్కి మూడు నెలల చట్టాలను తీసుకువచ్చిందని రైతంగం సంవత్సర కాలం పాటు పోరాటం చేసిన తర్వాత ఢిల్లీ కేంద్రంగా పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నల్ల చట్టాన్ని రద్దు చేస్తున్న అంటూ ప్రకటించినప్పటికీ వాటిని పూర్తిస్థాయిగా రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్న తరుణంలో ఈ దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంధు తల పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని ఈ సమ్మెను బందును జయప్రదం చేసిన కార్మిక వర్గానికి రైతాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ కార్మిక సంఘ నాయకులు శివారపు శ్రీధర్ , చొప్పరి శేఖర్, జల్లే జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కే భాస్కర్ రెడ్డి, అన్నారపు హనుమంతు, అంగన్వాడి నాయకులు సలీమా, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, గ్రామపంచాయతీ నాయకులు, యూనియన్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి చైతన్య గీతాలు పుస్తకావిష్కరణ




**తరంగాలు /సంగెం:** మెట్టుపల్లి చైతన్య గీతాలు పుస్తకావిష్కరణ జరిగింది, రచయిత,యంపిటీసి,మెట్టుపల్లి మల్లయ్య రాసిన పుస్తకాన్ని శుక్రవారం రైతు వేదిక కార్యక్రమం రచయిత, ఉపాధ్యాయులు చిలువేరు శ్రీనివాసులు నిర్వహించడం జరిగింది. ఆచార్య బన్న ఐలయ్య, ఎంపీపీ కందగట్ల కళావతి చేతుల మీదుగా ఆవిష్కరించి మొదటి పుస్తకాన్ని తల్లి లక్ష్మి యాదగిరి అందజేయడం జరిగింది. ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి రచనలు చేయాలని కోరారు 101 పాటలు పుస్తకము ఆవిష్కరణ శుభ పరిణామం అన్నారు.ఎంపీపీ కందగట్ల కళావతి మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేది సాహిత్యమని మనుషుల్లో నిద్రాణమైన పాటలు య బయటకు తెచ్చి సమాజానికి విచ్చేసిన రచయితలు పని చేస్తారన్నారు రచయితలు తమ కాలిన ఆర్థిక, సామాజిక అంశాలను ప్రభావ శీలమైన కొత్త ఆలోచనలతో సామాజిక బాధ్యతగా రచనలు చేయాలన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వల్లంపట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మల్లయ్య ను అభినందించి పాటలు సమాజ చైతన్యానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్ష ఉపాధ్యాయులు ఓ కొమురయ్య, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపీటీసీల ఫ్రోరం అధ్యక్షులు నరసింహ స్వామి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందగట్ల నరహరి,ఎంపీటీసీ మొంద్రాయి రాణీమొగిలి, మెట్టుపల్లి కొమురయ్య, ఉపాధ్యాయులు ఆనందం, కాసం.క్రాంతి, జ్యోతి ,భవాని, రణధీర్,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు కర్షకులు పట్లకేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి

- **ఖమ్మం జిల్లా తల్లాడ లో బంద్ ప్రశాంతం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా తల్లాడ :** కేంద్ర రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ బిల్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు వాటాలు అమ్మడం ప్రైవేట్ పరం చేయడం ఆపాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం శాఖలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలనే డిమాండ్ తో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాల పిలుపులో భాగంగా ఐక్య కార్యాచరణ కమిటీఆధ్వర్యంలో తల్లాడ పట్టణంలో భారత బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం తల్లాడ పట్టణంలో 400 మంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం బస్ స్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.శుక్రవారం భారత్ బంద్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతాభాస్కరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అసంఘటితరంగంలోకార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమును ప్రవేశ పెట్టాలని. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి ఫీల్డ్ అసిస్టెంట్ కస్తూరిబా ఎన్నారై స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనం చెల్లించాలని. వారిని ప్రభుత్వం ఉద్యోగుల గుర్తించాలని. వారు డిమాండ్ చేశారు. రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రాజధాని లో రైతులు పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న హామీని ఇంతవరకు నెరవేర్చకుండా బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడని మాయ మాటలతో మళ్ళీ అధికారంలోకి రావాలని ఉద్దేశంతో ప్రజల్ని మోసిగించడానికి మరొకసారి ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు రైతులు అర్థం చేసుకొని బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు నోట్లు రద్దు జిఎస్టి అధిక ధరలు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పించకపోవడం రైతులకు గిట్టుబాటు ధర కనిపించకపోవడం కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక కర్షిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మె భారత్ బందులో కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పించారు.లిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య కళ్యాణపు కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ రాసపోయిన సైదులు ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి రమేష్ సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు చిర్ర లింగయ్య ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంగన్వాడి యూనియన్ నాయకురాలు నాగమణి హమాలి కార్మిక సంఘం నాయకులు డి రమణ రామకృష్ణ జి కృష్ణయ్య డి నర్సరావు డి కృష్ణయ్య ఏ నాగులు జి నాగేశ్వరరావు టీ రంగయ్య జె హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు ఎల్ఐసి ఉద్యోగుల సంఘీభావం

- **ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్( ఐసీఈయూ)వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో ధర్నా**




**తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:** కిసాన్ సంయుక్త మోర్చా మరియు ఇతర రంగాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావాన్ని తెలుపుతూ ఎల్ఐసి ఉద్యోగులు తమ నిరసనను తెలిపారు. ఈ సమ్మె సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ బి శ్రీహరి మాట్లాడుతూ... ప్రజలు తమ కుటుంబ సామాజిక భద్రత మరియు పొదుపు నిమిత్తము చేసే బీమా పాలసీలపై జిఎస్టి ని కేంద్ర ప్రభుత్వము సత్వరమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం "ఢిల్లీ రైతు ఉద్యమం" సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వాటి సాధన కోసం శాంతియుతంగా ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం సాయుధ పోలీసు బలగాలచే లాఠీచార్జి చేయడం, రబ్బరు బుల్లెట్లు పేల్చడం, వాటర్ క్యాన్లు వదలటం, డ్రోన్ ద్వారా టియ్యర్ గ్యాస్ సెల్స్ ప్రయేగించడం, జలపిరంగులు ప్రయోగించడం వంటి హేయకరమైన చర్యలకు పాల్పడుతన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మర్రి ప్రభాకర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయ%శీ% రెట్టింపు చేస్తామని స్వామినాథన్ సూచన ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేస్తామని ఎన్నికల్లో మోడీ ఇచ్చిన వాగ్దానం అమలు చేయక పోగా డిమాండ్లు అమలు పరచమని కోరుతున్న రైతాంగాన్ని అణిచివేయడం అమానుషమన్నారు. ఉద్యమాన్ని నిర్బంధాలతో ఆపాలనే ఆలోచన విరమించి రైతు సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతాంగం పై సాగిస్తున్న దాడిని అన్ని తరగతుల ప్రజానీకం ఖండి%శీ%చాలని, రైతుఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈరోజు దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. అలాగే "స్వామినాథన్ కమిషన్" సూచనల ప్రకారం అన్ని పంటలకు సీ2జీ 50 శాతం కలిపి మద్దతు ధరల చట్టం, రైతురుణ విమోచన చట్టం, 2021లో కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరచడం కోసం లేబర్ కోడ్‌ల రద్దు కోసం, రైతాంగం, వ్యవసాయ కార్మికులు, అన్ని రంగాల కార్మికులు ఐక్యమై మరింత తీవ్రమైన పోరాటానికి సిద్ధమవుతారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరియు ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసి దొడ్డిదారిన ఆ చట్టాలను అమలు చేయడం దుర్మార్గమన్నారు. లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయమని ఉద్యమం చేస్తున్న పంజాబ్, హర్యానా, కర్ణాటక రాష్ట్రాల రైతులు ఢల్లీకి రాకుండా రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచెలు, కాంక్రీట్ దిమ్మెలు, మేకులు నాటారని,బాష్పావాయి గోళాలు, డ్రోన్లు ఉపయోగించారని,జలపిరంగులతో విరుచుకుపడ్డారని, పోలీసులచే నిర్బంధకాండతో రైతులను క్రూరంగా అణిచి వేయటానికి ప్రయత్నం చేశారని ఇంతకన్నా దారుణం మరొకటి లేదన్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ముందుకు రావాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కామ్రేడ్ మర్రి ప్రభాకర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకపోవడం, పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయమన్నారు. పంట రుణాలు అందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల ప్రయోజనాలు అనుగుణంగా సమగ్ర పంటల భీమా పథకం తేవాలని, సాగులో ఉన్న రైతులకే నష్టపరిహారాలు, భీమా సౌకర్యాలు కల్పించాలని ఐసీఈయూ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మర్రి ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఐసీఈయూ సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వరంగల్ డివిజన్ కోశాధికారి కామ్రేడ్ రేష్మ, , కామ్రేడ్ ఎస్ సంధ్యారాణి, కార్యదర్శి , కామ్రేడ్ లీలా కుమారి, కామ్రేడ్ కవిత రవిరాజ్, కామ్రేడ్ భవాని, కామ్రేడ్ మోడం వెంకటేశ్వర్లు, కామ్రేడ్ సునీత మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి

- **ఎమ్మెల్యే రేవూరి ఆదేశాల మేరకు**

**తరంగాలు /సంగెం:** గీసుకొండ మండల కేంద్రానికి చెందిన యాదగిరి. అశోక్ కుటుంబం ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా ఉండగా ఆ పేద వారి పరిస్థితిని చూసి చలించి నేనున్నా అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సామాజికవేత్త ఆపద్బాంధవుడు అల్లం బాలకిషోర్ రెడ్డి 10,000 ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికొండ. రాజు కందికొండ రాజకుమార్ ఏంబాడీ. మహేందర్ నాంప ల్లి. రమేష్ ఎనపోతుల కమలాకర్ తోట కమలాకర్ చాడ ప్రభాకర్ రెడ్డి చాడ శ్రీనివాసరెడ్డి కుల వేణు వీరాటి మాధవరెడ్డి నాగెల్లి రమేష్ ఎంజాల.అశోక్ ఎండి.అప్రోచ్ కోట. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంద్... విజయవంతం...



**తరంగాలు/కేసముద్రం:** అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె, కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు అంబేద్కర్ సెంటర్ లో మానవ హారం, గ్రామీణ బందులో పాల్గొన్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు,వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు.భారత్ న్యాయ సంహిత, హిట్ రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని సవరించాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు,ఇల్లు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు.పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ,కార్మికులు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రవుల మురళీ,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, దామరకొండ ప్రవీణ్, కేసముద్రం మండల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా వెంకన్న,ఆయుబ్ ఖన్,తరాల సుధాకర్, బోడ విక్కి, గోపాల్ రెడ్డి, సుధాకర్, ఎండీ అలీం, ఏలెందర్, అగే చిన్న వెంకన్న, జల్లెంపల్లి శ్రీను, ఉప్పునితల శ్రీను, తారల వీరేష్,కమ్యూనిస్టు పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డీ, చొప్పదండి శ్రీధర్, జల్లే రాజ్ కుమార్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్,గ్రామపంచాయతీ సిబ్బంది, మార్కెట్ కమిటీ సిబ్బంది,అఖిలపక్షం పార్టీల రైతు కూలి సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద భూతంను తరిమేద్దాం

- పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి



**తరంగాలు/కేసముద్రం :** శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ లో గల అగాపే ఫుల్ గాస్పెల్ చర్చ్ లో కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు అధ్యక్షతన క్రైస్తవ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ, 13- 2-2024 రోజున రాత్రి రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి లో గల మెథడిస్ట్ చర్చిలో దాదాపు 200 మంది మతోన్మాద గుండాలు చర్చి తలుపులు బద్దలు చేసి అక్రమంగా ప్రవేశించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ అక్కడ ప్రార్థన చేస్తున్న మహిళలు, చిన్నపిల్లలు, వికలాంగులు, వృద్ధులపై ఇనుప రాడ్ లతోను, కర్రలతోను విచక్షణా రహితంగా దాడి చేయడం వల్ల 16 మందికి గాయాలయ్యాయి. వారికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్ళారు. వారి పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉంది. మరియు మేనూర్ లో సేవ చేస్తున్న పాస్టర్ కమలాకర్ కారు అద్దాలను ధ్వంసం చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యంలో జరుగటం చాలా బాధ కలిగిస్తుంది . మైనారిటీల పై ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్న మతోన్మాద గుండాలను వెంటనే అరెస్టు చేసి మతోన్మాదుల భారి నుండి మైనారిటీలకు రక్షణ కల్పించి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని మతోన్మాదులను చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించి, మరొకసారి ఇలాంటి చర్యలు జరుగకుండా జరుగకుండా చూడాలని, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్య రాజ్యం ఎవరి ఇష్టాను సారమైన మతాన్ని వారు ప్రకటించుకొని అవలంబించుకుని హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నదని ,దేశంలోని అన్ని మతాల ప్రజలు అన్నదమ్ములా కలిసిమెలిసి బ్రతకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలంలో దేవుని సేవ చేస్తున్న దైవజనులు పిల్లి సారంగపాణి, వల్లాల కాశీం నాద్ ,కొండబోయిన రూబెన్ పాల్, కాలేపాక మహేందర్, ఎలుక ప్రభు జీవన్, భానోత్ విక్టర్ పాల్,జకర్యా, మోషే, కే. ఎం.సి.వై.ఎఫ్. అధ్యక్షులు గాడిపెల్లి వెంకట్ కన్నా, గంగారపు శ్రీనివాస్, ఇస్లావత్ రాజు ,మంద ప్రవీణ్, విక్టర్ పాల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి



**తరంగాలు/కేసముద్రం:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి ఏఐసిటి యు. ఏఐకేఎఫ్ .ఏఐఎఫ్‌డీఎస్ . ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా నిర్వహించడం జరిగింది. శుక్రవారం స్థానిక కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న. ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బిచ్చా నాయక్. ఏ ఐ ఎఫ్ డీ ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను రమేష్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి శాస్త్రీయమైన విద్యా విధానం అమలు చేయాలి . కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్యాంకింగ్ తంతి తపాలా విమానాశ్రయాలు ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యవస్థకు అప్పగించడం సరైనది కాదని వారు అన్నారు. ఉత్తరప్రదేశ్లో రైతులు నిరసన తెలియజేస్తున్న క్రమంలో వారిపై బీజేపీ నాయకులు ట్రక్కుతో రైతులపై తొక్కేయడం 40 మంది రైతులు మృత్యు వాత పడడం ఇప్పటివరకు వారిపై చర్యలు తీసుకోకపోవడం బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ నటించడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు . మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని. అన్నారు. రైతులకు ఉచిత ఎరువులు అందించాలి ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 600 రూపాయలు అమలు చేయాలని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే ఆలోచనలను ఉపసంహరించుకోవాలి వందరోజుల పని దినాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ మల్లయ్య, వీరన్న ,వెంకన్న భాస్కర్ ,ఎల్లయ్య, శ్రీను, పుల్లయ్య ,సాయిలు, పంతులు నాయక్, భీమ్లా నాయక్. ఎల్లమ్మ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# 370జివో పెద్దాసుపత్రికి శాపమా

- పేరుకే పెద్ద ఆసుపత్రి
- రోగులు ఫుల్.. సిబ్బంది నిల్
- 200 పడకలకు 30 మంది సిబ్బందా...
- ఏజెన్సీకే తలమానికం.. పేద ప్రజల ఆరోగ్య వరదాయని
- 370 జి వో తో మరింత సిబ్బంది కొరత
- సరిపడా నర్సింగ్ సిబ్బందిని కేటాయించాలి
- సమయ పాలన పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి
- మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్



**పినపాక/తరంగాలు:** గతం ఎంతో ఘన కీర్తి కలిగిన భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది కొరతతో రోగులకు వైద్యం పూర్తిస్థాయిలో అందించే పరిస్థితి లేక ఇబ్బంది పడుతోంది. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా అసలే సిబ్బంది కొరతతో అల్లాడిపోతున్న పెద్ద ఆసుపత్రి 370 జి వో పుణ్యమా అని ఉన్న సిబ్బందిని కూడా జోనల్ బదిలీలో భాగంగా వెళ్లి పోతున్నారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిమంది వైద్య సేవల నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. రెండు వందల పడకల ఆసుపత్రి లో సుమారు ఎనభై రెండు మంది రెగ్యులర్ నర్సింగ్ సిబ్బంది ఉండాల్సి ఉండగా యాభై నాలుగు మంది రెగ్యులర్ నర్సింగ్ సిబ్బందితో నెట్టుకొస్తున్నారు. 370 జోనల్ విధానం అమలు చేయడం వల్ల ఇరవై నాలుగు మంది ఇతర జిల్లాలకు బదిలీ కావడంతో 34 మంది నర్సింగ్ సిబ్బందితో మెరుగైన వైద్యం ఎలా అందుతుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత సిబ్బందిని మరోచోటికి బదిలీ చేసేముందు పూర్తిస్థాయిలో ఇక్కడ సిబ్బందిని నియమించిన తరువాతే వారిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. పేరుకే పెద్దాసుపత్రిగా ఉందని పూర్తి స్థాయిలో డాక్టర్లు, సిబ్బంది లేకోవడంతో సరైన వైద్యం అందక గిరిజనులు, ఇతర పేద వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొంతమంది వైద్యుల నిర్లక్ష్యం కారణంగా పేద రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బంది పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అసెంబ్లీలో కుల గణన తీర్మానం

- హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ కుల సంఘాల నాయకులు



**తరంగాలు/కేసముద్రం:** 2023 సాధారణ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం నేడు అసెంబ్లీలో కుల గణనపై తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బీసీ కుల సంఘాల తరపున మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం . స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ బీసీలను ఓట్లగానే చూసిన పార్టీలు బీసీల ఎదుగుదలను పట్టించుకోని పార్టీలు నేడు బీసీ సంఘాల ఉద్యమాలతో నేడు పార్టీల యొక్క విధానాలను మార్చుకోవాల్సిన సందర్భం వచ్చిందని. దానిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణ అసెంబ్లీలో కుల గణన పై తీర్మానం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అని. బీసీలు ఆర్థిక , సామాజిక, విద్య , రాజకీయ , ఉపాధి ,సంస్కృతి, సాంకేతిక, మొదలైన అన్ని రంగాల్లో బీసీల అభివృద్ధికి ఈ తీర్మానం ఎంతో మేలు చేస్తుందని, బీసీ కుల సంఘాల కన్వీనర్ కొలిపాక వెంకన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క కు మరియు తీర్మానం ప్రవేశపెట్టిన బీసీ కులాల ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ కు మద్దతు తెలిపిన వివిధ పార్టీలకు మా కుల సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

**కులగనను చట్టబద్ధం చేయాలి.**

అసెంబ్లీలో కులగలనా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనితో సరిపెట్టకుండా, తమ చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్ధత కల్పించి, భారత దేశంలోనే మన రాష్ట్రాన్ని ముందు ఉంచాలని ఈ సందర్భంగా తెలియజేసినాడు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షుడు సామల నరసయ్య, కంచ వెంకన్న, జూకంటి కుమారస్వామి ,పోకల శ్రీనివాస్, రామడుగు వెంకటాచారి ,రామ్ చందర్ ,లింగాల సుధాకర్, మోడం వెంకటేశ్వర్లు ,చాగంటి కిషన్, మెతుకు రాము, పరంకుశం, రాపోలు సమ్మయ్య ,జానపాటి దుర్గన్న తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మన్యం గ్రామాలలో సేవా కార్యక్రమాలు

- మన్యం ప్రజలకు దుప్పట్లు విద్యార్థులకు పెన్సిల్స్ పెన్నులు పంపిణీ
- ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతులు పెద్దడ యోహాను





**తరంగాలు/కేసముద్రం:** పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు బట్టలు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామ రాజు జిల్లా, అడ్డతీగల మండలంలోని వెల్దురుకొండ, రావులపాడు, పెంకిల్లిపాడు, పత్రిపాలెం, రాగుడెం, ధాన్య పాలెం, మెట్లపాలెం, బండి వీధి ,గ్రామాలలోని మన్యం నిరుపేద ప్రజలకు వృద్ధులకు విద్యార్థిని విద్యార్థులకు సేవా కార్యక్రమంలో బుధవారం మన్నెంలో మహా ఘనుడు ప్రోగ్రామ్ ద్వారా అందజేయడం జరిగినది. ప్రతినెలా ఒక రోజు ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న, వీరి కుటుంబాన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాన్ని దేవుడు దీవించాలని , మహబూబాద్ జిల్లా కేసముద్రం నుండి వచ్చి ఇలా చేయడం ఆదర్శనీయమని ,ప్రతి ఒక్కరు అలవా టుగా చేసుకోవాలని, తమకున్న దాంట్లో కొంచెం పేదలకు పంచి పెట్టాలని పెద్దాడ యోహాను అన్నారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాకున్న దాంట్లో కొంచెం నిరుపేదలకు సహాయం చేయాలని ఆశతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా దేవుని దయతో సేవా కార్యక్రమాలు చేస్తామని, అందు కు ప్రజల దీవెనలు దేవుని ఆశీర్వాదా లు మాకు కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ రవీందర్ నాయక్, బాల యేసు, విజయ్ కుమార్ ,శైలేష్, మార్క్ దొరబాబు, అరవింద్ ,సాగర్, సామెల్ కింగ్ ,ఇస్ షాక్, జోషువా, దివ్య జాన్, గ్రేసీ. జ్యోతి, రిప్కా తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై గండ్రాతి సతీష్



**తరంగాలు/నర్సింహులపేట:** నర్సింహులపేట మండలం పడమటిగూడెం స్టేజి వద్ద పడమటిగూడెం గ్రామానికి చెందిన ఓ బాలికకు పిడ్స్ వచ్చింది. ఎస్ఐ గండ్రాతి సతీష్ తొర్రూర్ నుండి నర్సింహులపేటకు వస్తున్న క్రమంలో పిడ్స్ తో బాధపడుతున్న బాలికను గమనించి, తన వాహనాన్ని ఆపి.. తన పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. అక్కడి నుండి ఎస్ఐ సతీష్ టూ వీలర్ వీలర్ పై నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళారు. దీంతో గ్రామస్తులు, ప్రయాణికులు ఎస్ఐ సతీష్‌ను అభినందిస్తున్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463
శనివారం, 17-02-2024

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమం

- అధ్యక్షత వహించిన పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం



**పినపాక/తరంగాలు :** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలకు మేరకు పినపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం నాయకత్వాన శుక్రవారం ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమాన్ని బయ్యారం క్రాస్ రోడ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రైతుల సమస్యలను పరిష్కరించాలని పినపాక మండలం అధ్యక్షులు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం బడ వ్యాపారస్తులకు, దోపిడీదారులకు కొమ్ముకాస్తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. దేశవ్యాప్తంగా బందుకు ట్రేడ్ యూనియన్లు, రైతన్నలకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు గట్ల శ్రీనివాసరెడ్డి, బోడ రమేష్, బండారు సాంబయ్య, ఆరే శంకర్, నరసింహులు, కొంబత్తిని శ్రీను, నవాతి శ్రీను, స్వతంత్ర రెడ్డి, వార శంకర్, తాలూరి కాంతారావు, పూనం వెంకటేష్, కొమరం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం...



**పినపాక/తరంగాలు :** పినపాక మండలంలో గ్రామీణ బంద్ విజయవంతమైంది. సీపీఎం,సీపీఐ, కాంగ్రెస్, సీఐటీయూ, సీపీఎం న్యూ డెమోక్రసీ, ఎన్ఎస్యుఐ, వివిధ కార్మిక సంఘాల మద్దతుతో పినపాక మండలంలో ర్యాలీ నిర్వహించారు. దుకాణాలు, వ్యాపార సంస్థలు, పాఠశాలలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రధాని మోదీ వల్లే రైతులు నష్టపోతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు అయినా, కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గిస్తున్నారు ప్రతి వ్యక్తికి రూ.200 రోజుల పని రూ.600 రూపాయల రోజు వారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం లేదన్నారు.కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ,మధ్యాహ్న భోజన కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేశారు.

# సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక/తరంగాలు:** పేదల ఇళ్ళ ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీసీ రోడ్లు పోయిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారమే మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లూరు కాంతారావు, కొప్పుల వర్మ, సాగర్, వీరస్వామి , నాగేశ్వరరావు, సైదులు , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నాం

- ఎంపీఓ వెంకటేశ్వరరావు





**పినపాక/తరంగాలు:** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య లేకుండా గ్రామపంచాయతీలలో అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. శుక్రవారం ఆయన పినపాక మండలంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ తో కలిసి చెగార్శల, జానంపేట, దుగినేపల్లి గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్యలను పరిశీలిం చారు. అనంతరం గ్రామస్తులని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. దుగినేపల్లి పంచాయతీలో బ్రిడ్జి గుంపు ప్రాంతంలో సమస్యలు తెలుసుకుని బ్రిడ్జి ప్రాంతంలో మరమ్మత్తులు, తాగు నీటి సమస్య, వీధిలైట్లు, హై స్కూల్ బజార్ లో డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిశీలించారు. రెడ్డిగూడెం తదితర ప్రాంతాలను పరిశీలించారు. జానంపేట గ్రామపంచాయతీలో స్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మించాలని స్థానికులు కోరడంతో ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో సైతం తాగునీటికి ఇబ్బంది లేకుండా బోర్లు మరమ్మత్తులు చేస్తున్నామని తెలిపారు. 23 గ్రామ పంచాయతీలలో సెక్రటరీలు వేసవి దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీలు అనూష, నాగిణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న పాలకుర్తి సమ్మక్క ఝాన్సి రాజేందర్‌రెడ్డి





**తరంగాలు/తొర్రూర్:** వరదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను శుక్రవారం పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా మేడారం వెళ్లే మార్గమధ్యంలో గట్టమ్మతల్లి ని దర్శించుకొన్నారు. అనంతరం మేడారం సమ్మక్క సారాలమ్మ తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి,మొక్కులు తీర్చుకుని,ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కి ఆలయ సాంప్రదాయాల ప్రకారం మేళా వాయిద్యాలతో స్వాగతం పలికి, ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సస్యశామలంగా ఉండాలని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమ్మక్క సారలమ్మలను వేడుకున్నట్లు తెలిపారు.తల్లుల దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో జాతర ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, ఎవరికి ఏ ఆటంకం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వారి వెంట ముఖ్యనాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# పబ్లిక్ గార్డెన్‌లో ప్రజాసంఘాల సమావేశం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ జిల్లా (ఉమ్మడి)ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ని స్మరిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ గద్దర్ యొక్క పోరాటప టిమను త్యాగనిరతిని కొని ఆడుతూ తెలంగాణ కోసం రక్తాన్ని ధార పోసిన యుద్ధ నౌకని గుర్తు చేస్తూ ప్రజా సంఘాలు ప్రభుత్వానికి మూడు డిమాండ్ల ప్రతిపాదన రూపొందించుకుని కన్వీనర్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ పేరు "గద్దర్ ఆలోచన ఐక్యవేదిక" కమిటీ కన్వీనర్ గా మంచాల ఎల్లయ్య (యాదవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు)ను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ కోఆర్డినేటర్ గా సుద్దాల నాగరాజు. కన్వీనర్ మాట్లాడుతూ యావత్ భారతదేశం లోనే పీడిత ప్రజల పక్షాన కొట్లాడుతూ సమ, సమాజ నిర్మాణం కోసం తన ఆట,పాట, మాట ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ, తెలంగాణ కోసం రక్తం ధార పోసిన ప్రజా నాయకుడిగా ప్రజల నాలుకల్లో నిలిచిపోయాడన్నారు.

గద్దర్ ఆలోచనల ఐక్యవేదిక లక్ష్యాలైనటువంటి

1. గద్దర్ కళాక్షేత్ర భవనం నిర్మించాలి
2. గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన జరపాలి
3. పాఠ్యపుస్తకాలలో గద్దర్ చరిత్రను చేర్చాలి.

ఈ లక్ష్యాలో సాధించే క్రమంలో నా శక్తి మేరకు పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ ఛైర్మన్ మాస్ సావిత్రి, తెలంగాణ బహుజన మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ప్రియాంక, ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అజ్మీరా వెంకట్ , రానా, సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి జి చందు, ప్రజా నాట్య మండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు. దాసరపు అనిల్, బక్కిశివ, ఐత అనిల్ ,అడ్వకేట్ దాసరి రమేష్ , లను కమిటి సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది.

# నూతన డిఆర్డిఓ కౌసల్యాదేవిని కలిసిన సెర్ప్ ఉద్యోగులు

- మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపిన సీసీలు





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నూతన డిఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించిన కౌసల్యాదేవిని, ఇన్చార్జి అడిషనల్ డిఆర్డిఓ మునిగాల దయాకర్ లను శుక్రవారం జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ)లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కౌసల్యాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు గుండేటి లవ కుమార్, గడ్డి అశోక్, గోలి కొమురయ్య ,రవీందర్, సుజాత, పద్మ ,దేవేంద్ర, బొజ్జ సురేష్, యాదగిరి, యాకూబ్ ,బాబు ,రవీందర్, రాజు, శోభ ,శ్రీలత ,మంజుల ,నరసయ్య ,కరుణ 43 మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సిలో మంచి ఉత్తీర్ణత సాధించాలి



**తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి /జాఫర్ ఘడ్:** మండల పరిధిలోని పదోతరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉత్తీర్ణత సాధించాలని ఎస్సెస్సీ ఇంటర్నల్ మార్కుల మండల పరిశీలకుడు మంగు జయప్రకాశ్ అన్నారు.శుక్రవారం మండలం లోని పది పాఠశాలల్లో తన టీం సభ్యులైన పెనుమాటి వెంకటేశ్వర్లు మరియు కాసర్ల రమేష్ బాబు లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పలు పాఠశాలల్లో మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో పదోతరగతి చదువు,హైస్కూల్ విద్య ఎంతో కీలకమైన దశ అన్నారు. పాఠశాలల్లో ఫార్మేటివ్ అసెస్మెంట్ రికార్డులను పరిశీలించి మూడు రకాల ప్రొఫార్మాలలో మార్కులు నమోదైనవా లేదా అనే విషయాన్ని అట్టి రికార్డులను పరిశీలించారు.అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో విద్యార్థుల సామర్థ్యాలను నమోదు చేశారన్నారు. అనంతరం హిమ్మత్ నగర్ తమ్మడపల్లి(జీ), జఫర్ గఢ్,తిడుగు ఉన్నత పాఠశాలల,సాంఘిక సంక్షేమ వెలుగు పాఠశాల, మెడల్ పాఠశాలను సందర్శించారు.

# తొర్రూరు డీఎస్పీగా విపూరి సురేష్ భాద్యతలు స్వీకరణ




**తరంగాలు/తొర్రూరు:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డిఎస్పీగా విపూరి సురేష్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ డివిజన్ పరిధి లో తొర్రూరు ఎస్సైగా విధులు నిర్వర్తించిన సురేష్, తనదైన శైలిలో విధులు నిర్వర్తించి, ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవ కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన పోలీస్ అధికారిగా మంచి పేరు తెచ్చుకున్నారు. బదిలీల్లో భాగంగా కామారెడ్డి డిఎస్పీగా పనిచేస్తూ కొత్తగా జిల్లాలు ఏర్పాటై మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డిఎస్పీగా వచ్చారు.

# బెల్లంపల్లి ఎంఎల్ఏ మాజీ మంత్రి గడ్డం వినోద్‌కు వినతి పత్రం

- హైదరాబాదులో మాల భవన్ ఏర్పాటు చేయాలి
- ఏబీసీడీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం
- మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** హైదరాబాద్ లోని బెల్లంపల్లి ఎం ఎల్ ఏ మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి ని కలిసి మాల మహానాడు ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ వర్గీకరణ కు మద్దతు తెలుపవద్దని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్ లు కోరారు. బీజేపీ ప్రభుత్వం దళితుల ను చిల్చడానికి కుట్ర చేస్తోంది అన్నారు ఏడుగురు జడ్జి లచే కమిటీ వేసి సుప్రీం కోర్టులో వాదనలు విన్నారన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాదిగలు బీజేపీ కి మద్దతు ఇచ్చినా సంగతి మీకు తెలిసిందే అన్నారు మాలలు మాత్రం కాంగ్రెస్ పార్టీని మద్ధతు చెప్పి గెలిపివ్వడం జరిగింది అన్నారు గత ప్రభుత్వం ధరణి పథకాన్ని తీసుకవచ్చి దళితుల పొట్టకొట్టారారని మండిపడ్డారు లక్షలాది ఎకరాల భూమి తిరిగి దళితులకు ఇప్పించాలని కోరారు అసండు భూములకు పట్టాలు ఇవ్వాలని పార్టీ కోసం కష్ట పడ్డా మాలలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వి ఆర్ ఓ వి ఆర్ ఏ లను తిరిగి వారి స్థానాల్లో వారికి పోస్టులు ఇవ్వాలని కోరారు హైదరాబాద్ కేంద్రంగా మాల భవాన్ నిర్మించాలని కోరారు రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద స్థాయిలో ఉద్యమాలు చేపడతామని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల బిడ్డలు మేధావులు కర్షక కార్మిక మన మాలకుల బాంధవులందరూ కలిసి ఉద్యమాలకు సిద్ధం కావాలని లేకపోతే రాబోవు రోజుల్లో మాలలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని మతతత్వ పార్టీ అయిన బిజెపి కొంతమందికి డబ్బులు ఇచ్చి పదవుల ఆశలు చూపించి దళితుల మధ్యలో చీలిక తీసుకువచ్చి ఒక వర్గాన్ని ఓట్ల శాతం పెంచుకోవడానికి ఒక జాతిని పెంచి పోషిస్తూ మాల జాతి ఉనికిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న మతతత్వ పార్టీ బీజేపీ మత్తులో ఉన్న మాదిగ నేతల తలదించే విధంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో జాతీయ ఉపాధ్యక్షులు ముత్యమాల పుల్లయ్య జాతీయ కార్యదర్శి కాసార్ల యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులు సొగల కిష్టయ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి కోసం భద్రాచలంలో "మొక్కు తీర్చుకున్న రామకృష్ణ"



**తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:** భద్రాచలంలోని శ్రీరాముడి ఆలయాన్ని దర్శించుకొని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన మొక్కు తీర్చుకున్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని భద్రాచలం కు వచ్చి శ్రీరాముడికి మొక్కులు చెల్లిస్తానని దేవుడిని వేడుకున్నానని, దేవుడు కరుణించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారని దానికి గాను తాను కృతజ్ఞతతో భద్రాచలంలోని శ్రీరాముడు ఆలయాన్ని దర్శించి మొక్కులు చెల్లించాలని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు. అదేవిధంగా నాలాంటి చాల మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని అందరి కోరిక మేరకు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి అయ్యేల తమ ప్రార్ధనలు ఫలించాయని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ఎంపీ ఆస్పిరెంట్లకి కూడా ప్రజల దేవుడి ఆశీస్సులు ఉండాలని రాముని గుడిలో పూజలు చేశారని చెప్పారు. అదేవిధంగా వరంగల్ మరియు అన్ని పార్లమెంట్ స్థానల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో భారీ మెజారిటీతో రాష్ట్రంలో గెలుస్తామని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అండమాన్ నేవీ ఆఫీసర్ నంద కిషోర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రవి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

- ఆయనతో పాటు పరకాల మాజీ ఎంపీపీ పావుశెట్టి సుకన్య





**తరంగాలు/ పరకాల:** పరకాల అభివృదే తన లక్ష్యంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు పరకాల మాజీ ఎంపీపీ పావుశెట్టి సుకన్య, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, దేవు శ్రీను కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యేగా రెండు సార్లు పరకాల సర్పంచ్ గా , ఒకసారి జెడ్పీటీసీగా, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్, ఎమ్మెల్యేగా పనిచేసిన మొలుగూరి బిక్షపతి తెలంగాణ ఉద్యమకారుడు, పలువురిని ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత, పరకాలలో రాజకీయ చక్రం తిప్పగల వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజంతో పాటు కాంగ్రెస్ బలోపేతం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## పరకాల నియోజకవర్గ దళితులు ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు /పరకాల:** శుక్రవారం రోజున పరకాల పట్టణంలో స్వర్ణ గార్డెన్‌లో బొచ్చు దిలీప్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిలకర శ్రీనివాస్ మరియు బండి మొగిలి, మచ్చ దేవేందర్, కొడపాక రాజయ్య మాట్లాడు తూ దళితులు అందరం కలిసి అంబేద్కర్ ని దేవునిగా కోలువ వలిసిన అవసరం ఉంది. దళితులందరు ఐక్యతతో ఉంటే అన్ని సాధించుకోవచ్చు భారతరజ్యాంగాన్ని రచించిన మహాను భావుడు అంబేద్కర్ భారత దేశ స్థితి గతులను అన్ని తెలుసుకొని మనదేశానికి రాజ్యం అవసరమో మాత్రమే లీకించినరు ఈరోజు మనమందరం రోడ్లమీదకు వచ్చి మన హక్కులను ధైర్యంగా అడిగి సాధించుకుంటున్నామంటే అది అంబేద్కర్ యొక్క దయ మనకు గౌరవం ఈ సమాజం లో ఇస్తూ అది అంబేద్కర్ మాత్రమే అనేది మనం తెలుసుకోవాలి రాష్ట్రంలో మనకు సహకరించే పార్టీలకు మనం సహకరిం చాలి. ఈకార్యక్రమంలో దళిత సంఘ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## కార్మిక,కర్షక సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

- కెవిపిఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక, దళిత,గిరిజన,మైనార్టీ, వెనుకబడిన వర్గాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం రోజు కార్మిక సంఘాల కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మె లో కెవిపిఎస్ జిల్లా కమిటీ పాల్గొని ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ ముందు జరిగిన సభలో సంపత్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలో కి వచ్చినా మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలకే భద్రత కల్పించడం లేదు. నిరుద్యోగం పెరిగింది. ఆకలి సూచిలో భారత్ ముందు వరసలో ఉంది, మానవ అభివృద్ధిలో వెనుకబడింది, ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల ఆస్తులు 30% పెరిగాయి, సామాన్య ప్రజల సంపద 11% తగ్గింది, నిత్యవసర సరుకుల ధరలు 30 నుండి 56% పెరిగాయి, పెట్రోల్ డీజిల్ ధరలు అనేక రెట్లు పెరిగాయి, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెట్టడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది, మధ్యతరగతి ప్రజలకు ఒక ఆసరాగా ఉన్న ఎల్ఐసి ని అమ్మడానికి ప్రయత్నం చేస్తుంది, 29 కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ గా సవరించింది, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం రైతుల పట్ల పాషవికంగా ప్రవర్తిస్తుంది, కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్, కార్మిక సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది, 12 గంటల పని విధానాన్ని అమలు చేసి కార్మికుల శ్రమ దోపిడీ చేయాలని చూస్తుంది, ఈపీఎస్ పెన్షన్ నెలకు పదివేలు పెంపును రద్దు చేసింది. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుంది, ఉపాధి హామీ పథకాన్ని ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజు 600 రూపాయలు చొప్పున కూలి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. తమకు వ్యతిరేకంగా మాట్లాడిన హక్కుల ప్రతినిధులను అనేక కేసుల్లో ఇరికించి జైళ్ళ పాలు చేస్తుంది వాసవికంగా హత్యలు చేస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజా వ్యతిరేకత నుండి బయటపడేందుకు అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం చేసి అక్షింతలను ఇంటింటికి పచ్చే ప్రజల దృష్టిని మరల్చింది, ఇలాంటి ప్రస్తుత పరిస్థితుల్లో బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో కెవిపిఎస్ పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, రాబోవు కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు.. రాజ్యాంగ పరిరక్షణకు కొలగాని జోష్ణ భాష పాక సురేష్ కనకం రాజేందర్ బోట్ల కుమార్ కంచర్ల కుమార్ స్వామి మనోహర్ ఆలకుంట యాకయ్య ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కెవిపిఎస్ కృషి అభినందనీయం

- కెవిపిఎస్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణలో కాకతీయ యూనివర్సిటీ విసి టి రమేష్ బాబు




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** కాకతీయ యూనివర్సిటీలో ఈరోజు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్ కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ టి రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిన నాటినుండి ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూలన లక్ష్యాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించి, విజయాలు సాధించింది అని, వాటిలో ముఖ్యంగా దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం,కులాంతర వివాహితులకు నగదు ప్రోత్సాహం,ఎస్సీ ఎస్టీ కమిషన్,101 యూనిట్ల ఉచిత విద్యుత్ జీవో మరియు దళితులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని కొనియాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అంబేద్కర్ కలలుగన్న ఆశయ సాధన కోసం సమాజంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను అంతమొందించుటకు సమసమాజ స్థాపన కోసం కెవిపిఎస్ నిరంతరం ఇదే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్,జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య,దూడపాక రాజేందర్,సహాయ కార్యదర్శి దానబోయిన రాంబాబు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- ఘనంగా ముగిసిన కే సి ఆర్ క్రికెట్ పోటీలు
- గెలుపొందిన విజేతలకు 24న కేటీఆర్ సమక్షంలో బహుమతుల ప్రధానం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్




**తరంగాలు /హనుమకొండ ప్రతినిధి :** హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్ లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా భారత రాష్ట్ర సమితి పశ్చిమ నియోజకవర్గం,కాకతీయ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గోని,పోటీల్లో గెలుపొందిన 47,58వ డివిజన్ క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ క్రీడ పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క డివిజన్ నుంచి ఒక్కొ టీము ఈ ఆటలో పాల్గొని 26 డివిజన్ల నుండి 26 టీములు పాల్గొన్నయని,విన్నర్‌గా 47వ డివిజన్, రన్నర్‌గా 58వ డివిజన్ క్రీడాకారులు గెలుపొందారని అన్నారు. వీరే కాకుండా చాలా మందికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,బెస్ట్ బౌలర్,బెస్ట్ బ్యాట్స్మెన్,బెస్ట్ కీపర్ అవార్డులను ఇచ్చారు. గెలుపొందినటువంటి క్రీడాకారులకు 24వ తేదీన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా అందిస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి క్రీడల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినప్పుడు పొంగిపోవద్దు, ఓడిపోయినప్పుడు కుంగిపోవద్దని అన్నారు. ఎన్నికల సంసిద్ధమైన ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు నార్ల గిరి రమేష్,జోరిక రమేష్,న్యాయవాది మంద కుమార్,కాకతీయ క్రికెట్ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూక్,మాజీ సెక్రెటరీ ఉదయభాను,సిరాజ్,ఇర్ఫాన్, సోహెల్,కొలుగూరి సుగుణాకర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగులు మార్పుకు శ్రీకారం చుట్టాలి


- జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి..
- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు...
- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్య దేవి...





**తరంగాలు /వరంగల్ జిల్లా ప్రతినిధి:** మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలతో సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థిక, సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టే లా సెర్ప్ ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్య దేవి అన్నారు. శుక్రవారం జిల్లా డిఆర్డిఎ కార్యాలయంలో సీసీలు, ఏపీఎంలకు నిర్వహించిన సమీక్షా సమావేశానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెర్ప్ కార్యక్రమాలతో స్వయం సహాయక సంఘాల సభ్యులను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్ది జిల్లాను ప్రథమ స్థానం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సమావేశంలో ఇంచార్జ్ అడిషనల్ డిఆర్డిఓ మునిగాల దయాకర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు అనిత, ఏపీఎంలు వీర్ల వేణు, పులుసు అశోక్, సురేష్ కిరణ్, సుధాకర్, వేణుగోపాల్, ధర్మేందర్, ప్రేమ్ రాజ్ ,సీసీలు గోలి కొమరయ్య, రమేష్ ,కుమార్ ,కృష్ణమూర్తి, వివిధ మండలాల ఏపీఎంలు, సీసీలు, సిబిఓ, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పోలీస్‌స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా కల్లూరు:** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. శుక్రవారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మూకుమ్మడిగా బిఆర్ఎస్ నేతల రాజీనామా

- టిఆర్ఎస్ నీ బిఆర్ఎస్‌గా మార్చారు డాక్టర్ పులిపాటి ప్రసాద్ రావు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** టిఆర్ఎస్ లో ఉన్నంతకాలం సంతోషంగా ఉన్నామని బిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఆ సంతోషం ఎక్కడా కనపడలేదని ఓటమిని మార్చుకోనందుకే,బిఆర్ఎస్ పార్టీని వీడాల్సి వచ్చిందని పులిపాటి సంస్థల అధినేత సీనియర్ నాయకుడు డాక్టర్ పులిపాటి ప్రసాదరావు అన్నారు. ఖమ్మంలో సీనియర్ నాయకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ నేతృత్వంలోని ఆయన మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీని వీడారు. అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు, అగ్ర నేతల వ్యవహార శైలి కారణంగానే తాము పార్టీని వీడిపోతున్నట్లు నాయకులు ప్రకటించారు కమ్మ, రెడ్డి, కాపు, వైశ్య, మాదిగ, మాల తదితర అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఓసీ, బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ నాయకులు పార్టీని వీడారు.కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసి భవిష్యత్ లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి కృషి చేసే వారికే తమ మద్దతు ప్రకటించనున్నామని వెల్లడించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీని వెళ్ళటానికి అనేకమైన కారణాలు ఉన్నాయని,ఎన్నో ఏళ్లుగా ఉద్యమ పార్టీగా ప్రజలకు పరిచయం ఉన్న టీఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పేరుతో బీఆర్ఎస్ గా మార్చిన కారణంగా పార్టీ ఉద్యమ స్వరూపం పూర్తిగా మారిపోయింది జాతీయ పార్టీగా మార్పు చేసినప్పటికీ అందుకు తగిన కార్యాచరణను జాతీయ స్థాయిలో నిర్వహించలేకపోవడం వల్ల రాష్ట్రంలో పార్టీ పునాదులే దెబ్బతిన్నాయి. ఈ పరిణామంతో ప్రజల విశ్వాసం కోల్పోయాము చివరికి వారి నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుని అధికారం కోల్పోయాము ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను ఆకళింపు చేసుకోవడానికి వంద రోజుల గడువు ఇవ్వాలనేది మన పార్టీ సిద్ధాంతమే అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని



మూడో రోజు నుంచే విమర్శించడం ప్రారంభించాము. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన వ్యవహారంగా మేం భావిస్తున్నాము దీని వల్ల ప్రజల్లో మన పార్టీ మరింత పలుచన అయింది. అలాగే ప్రజాస్వామ్యయుతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్నెల్లలో కూలుస్తామని చేసిన వ్యాఖ్యలు కూడా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన చర్యగా భావించక తప్పదు. నాడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అన్న ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చిన నాదెండ్ల భాస్కర్ రావు చరిత్ర హీనుడిగా మిగిలిన సందర్భాన్ని మర్చిపోయి ప్రవర్తించడం విచారకరం,కృష్ణా జలాలు ఖమ్మం జిల్లాతో పాటు పక్కనే ఉన్న నల్గొండ జిల్లా రైతుల పంట పొలాలకు ఎన్నో దశాబ్దాలుగా జీవం పోస్తున్నాయి
ఈ జలాల వినియోగం విషయంలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాన్ని కాపాడే విధంగా మీరు తీసుకున్న చర్యలు తెలంగాణ ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడానికి కారణమైంది. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మన పార్టీ కృష్ణా జలాల విషయంలో సరైన వైఖరిని అవలంభించకపోవడం శోచనీయం ఈ కారణాలతో పార్టీ జనంలో విమర్శల పాలవ్వడాన్ని మేము జీర్ణించుకోలే కపోతున్నాం. అందువల్లే ఖమ్మం నగరంలో కీలక విభాగాల నాయకులుగా ఉన్న మేము పార్టీ సాధారణ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాము. అంటూ నాయకులు ప్రకటించారు.ఎన్టీఆర్ ను విమర్శిస్తారా,?బడుగు, బలహీనుల అభివృద్ధి కాముకుడు నందమూరి తారక రామారావు తాడిత, పీడిత వర్గాల బాంధవుడు ఆయన,రెండు రూపాయలకే కిలో బియ్యం చేతికిచ్చి ఆపన్నుల కడుపు నింపిన ఆపద్బాంధవుడుమండల వ్యవస్థను తీసుకొచ్చి పరిపాలనా వికేంద్రీకరణకు మూలాలు చూపిన సిసలైన పాలకుడు.. ఇవన్నీ వెరసి కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో నిలుపుకున్న తెలుగు రాముడు నందమూరి తారక రామారావు, అలాంటి మహోన్నత వ్యక్తిని విమర్శిస్తారా, అందరి బంధువైన ఆ మహానేతను అగౌరవ పరుస్తారా,సినీ వినీలాకాశ వెండి తెరపై వెలుగులు చిమ్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ను అవమానించే సాహసం మీకెక్కడిది, అలాగే ఆ మహానేత రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయుడుపైనా విమర్శనాస్త్రాలు సంధిస్తారా, రాజకీయ కుట్రలతో 52 రోజుల పాటు జైలులో మగ్గించినా మచ్చలేని చంద్రుడిలా తిరిగొచ్చిన బాబునీ మీరు విమర్శిస్తారా, అసలు ఆ ఇద్దరినీ విమర్శించే ముందు మీ స్థాయినీ, మీ స్తోమతను ఒక్కసారి వెనుదిరిగి చూసుకోరా ,ఇది ఎవరి ఆవేదనో గ్రహించారా, తెలుగు నేలకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ని విమర్శించిన తెలంగాణ తండ్రీ కొడుకులు కేసీఆర్, కేటీఆర్ లను ఉద్దేశించి గులాబీ పార్టీ నేతలే వెళ్లగక్కిన ఆక్రోశం ఇది. అలాగే నేటి తెలుగు తేజం చంద్రబాబును విమర్శించే నైతికత వారికెక్కడిదని ప్రశిస్తున్నారు. ఈ ఫలితంగానే తాము టీఆర్ఎస్ పార్టీలో ఇక ఇమడలేమని తెగేసి చెబుతున్నారు గులాబీ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. తాము ఎవరి



ప్రలోభాలకో లొంగి గులాబీ గూడుని వీడటం లేదని, కేసీఆర్, కేటీఆర్ లు తమ స్థాయికి మించి అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నందుకే తమ మనోభావాలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు రానున్న రోజుల్లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి పాటు పడే వారికే తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు. పులిపాటి నేతృత్వంలో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకి అత్యంత సన్నిహితుడు ఆయన. చూడగానే పేరు పెట్టి పిలుస్తూ ఆప్యాయంగా సంభోధించే చనువున్న నాయకుడు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్టీఆర్ కి వెన్నంటే ఉండే అతి కొద్ది మంది వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర తెలుగు విద్యార్థి కన్వీనర్ గా, ఖమ్మం జిల్లా తెలుగు యువత ప్రెసిడెంట్ గా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శిగా పని చేశారు. ఎన్టీఆర్ గండిపేటలో శిబిరం నడిపిన సమయంలో వ్యక్తిగత ఆంతరంగికుడిగా కూడా విధులు నిర్వర్తించారు. అలాగే ఆ తర్వాత చంద్రబాబు నాయుడికి కూడా వ్యక్తిగత కార్యదర్శిగా పని చేశారాయన. ఆ నేత మరెవరో కాదు. డాక్టర్ పులిపాటి ప్రసాద్. మహానేతల వద్ద కీలక పదవుల్లో ఒదిగి పని చేసి కూడా నేడు పదవులకు దూరంగా ఉంటూ గులాబీ పార్టీలో కొనసాగారు. నిన్న మొన్నటి వరకు ఎంతో వినమ్రంగా పార్టీలో పని చేసిన ఆయన తనకు రాజకీయ గురువైన ఎన్టీఆర్ ను గౌరవించని పార్టీలో మనుగడ సాగించడం కష్టమని నిర్ణయించుకున్నారు. దైవ సమానుడిలా పూజించిన ఎన్టీఆర్ ను అవమానించిన గులాబీ పార్టీని వీడటమే సరైన విధానమని తలచారు.ఆయనకు తోడుగా 3 వందల మంది టీఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగేందుకు సిద్ధపడిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిర్ణయానికి మద్దతు పలుకుతూ మిత్ర బృందంలో మరో 3 వందల మంది గులాబీ పార్టీని వీడారు. రాజకీయ గురువుగా భావించి అభిమానించే మహానేత నందమూరిని కించపరిచే పార్టీలో ఇక ఇమడలేనని నిర్ణయించుకున్న పులిపాటి నిర్ణయానికి వెన్నుదన్నుగా నిలుస్తూ కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా 3 వందల మంది ఆయన వెంట టీఆర్ఎస్ పార్టీని వీడారు. డాక్టర్ పులిపాటి ప్రసాద్ తో పాటు వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండదపు వెంకటేశ్వరరావు, కంచర్ల దయాకర్, పీరునాయక్, సింగ్ శ్రీనివాసరావు, మాసెట్టి వరప్రసాద్ రావు, కాయల రాఘవయ్య గౌడ్, ఎండీ.ఖయూమ్, తొట్టి ఉపేందరమ్మ, బండారి నాగేశ్వరరావు, కుమ్మరి వెంకటేశ్వర్లు, జమలాపురం రామకృష్ణ, వల్లూరి తిరుపతిరావు, పీరునాయక్, సింగ్ శ్రీనివాసరావు, మాసెట్టి వరప్రసాద్ రావు, కాయల రాఘవయ్య గౌడ్, ఎండీ.ఖయూమ్, తొట్టి ఉపేందరమ్మ, బండారి నాగేశ్వరరావు, కుమ్మరి వెంకటేశ్వర్లు, జమలాపురం రామకృష్ణ, గోళ్ళ రాధాకృష్ణ, వరదా నర్సింహారావు తదితరులు బీఆర్ఎస్ పార్టీ వీడిన ప్రముఖుల్లో ఉన్నారు. ఈ పరిణామ నేపథ్యంలో జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఈ ప్రభావం ఉండబోతుందన్న ప్రచారం సాగుతోంది.అభివృద్ధి కాముకులకే తమ మద్దతు, వంచనకు లోనై, మనోభావాలు దెబ్బతీసుకొని తాము టీఆర్ఎస్ పార్టీలో కొనసాగలేమని చెబుతున్న పులిపాటి ప్రసాద్ ప్రస్తుతానికి తాము ఎలాంటి రాజకీయ పార్టీని ఆశ్రయించబోమని స్పష్టం చేశారు స్వతహాగా స్వయం కృషిని నమ్ముకున్న తనకు రాజకీయ పార్టీల అండదండలు అవసరం లేదన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం నగరంతో పాటు జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించే అభివృద్ధి కాముకులకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని డాక్టర్ పులిపాటి ప్రకటించారు.

## రైతు వ్యతిరేక బిజెపిని ఓడించండి



**తరంగాలు /హనుమకొండ ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి అన్ని సంఘాలు, పార్టీలు, అన్ని వర్గాలు మద్దతుగా అనేక రూపాలలో కార్యక్రమాలు చేపడుతున్నాయని విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.జిలుకర శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ విగ్రహం చౌరాస్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతుల మీద లాఠీచార్జీ చేసి, భాష్పవాయువు ప్రయోగించి దాడి చేసిందని,ఈ దాడిని దేశమంతా ఖండిస్తున్నదని అన్నాడు. వెంటనే కనీస మద్దతు ధర చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రోన్ టెక్నాలజీని రైతుల మీద దాడికి ఉపయోగించి మోదీ ప్రభుత్వం అమాను షంగా ప్రవర్తించిందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. స్వామినాథన్ కమీషన్ సిపారసులను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల మీద దమనకాండ సాగిస్తున్న మోదీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుంది అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక ఎల్లయ్య,విసికె పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్,కేయూ జెఎసి చైర్మన్ డా. మంద వీరస్వామి, తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్గాస్వామి,అంబేద్కర్ యువజన సంఘం హన్మకొండ అధ్యక్షుడు అర్జున్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ మండలం:** శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, రాంబాబు, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, మధు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా అగ్నిమాపక అధికారి జయ ప్రకాష్, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేట్,మతతత్వ విధానాన్ని ప్రతిఘటించండి

- సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య

**తరంగాలు/ఐనవోలు:** కేంద్ర బిజెపి కార్పొరేట్,మతతత్వ విధానాలను అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం దగ్గర నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు తెలంగాణ రైతు సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ వృత్తిదారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ర్యాలీ లో సిపిఎం పార్టీ మద్దతుగా ర్యాలీలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా మోడీ విధానాలు నశించాలి.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి,స్వామినాథన్ సిఫార్సులు అమలుచేయాలి. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజు కూలి600 రూపాయల వేతనం ఇవ్వాలని వృత్తిదారులందరికీబి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్వో కార్యాలయం దగ్గర కెవిపిఎస్ మండల కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో కాడబోయిన లింగయ్య




మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ రైల్వే విమానాశ్రయా లు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులైన ఆదాని.అంబానీలకు కారు చౌకగా అమ్ముతున్నరని నేషనల్ మానిటైజేషన్ హెల్ప్ లైన్ ఎన్ ఎం సి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజుల పేరుతో ప్రైవేటీకరిస్తు.ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని సింగరేణి బొగ్గు గనులను వేలంపాట వేయుటకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని కార్పొరేట్ శక్తులు తీసుకున్న అప్పులను ఎగ్గొట్టిన రుణాలు తో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తుందని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో దేశ సంపదను కొల్లగొట్టారని తీవ్రస్థాయిలో స్థాయిలో మండిపడ్డారు.రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దర్శనాల సంపత్ మడిగే నాగరాజు మాట్లాడుతూ వామపక్షాలు ,వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నో పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కూలీల పొట్టలు కొడుతుందని అన్నారు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన పంటకు ప్రీమియం సపోర్టు ప్రైస్ ఎం.ఎస్.పి చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా చట్టం చేస్తామని బ్యాంకు ల నుండి ఒకేసారి మాఫీ విద్యుత్ సవరణ చట్టాన్ని ఉప స%శీ%హరించుకుంటామని. విద్యుత్ రంగా ప్రైవేటీకరణ చేయమని ఇచ్చిన హామీని. కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని వారన్నారు చేస్తామని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని బిజెపి మోడి ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, వృత్తిదారుల సంఘాల నాయకులు గుండెకారిమహేందర్. గబ్బెట రామ్ కుమార్, కొంకటి శంకర్ రెడ్డి,దీకొండ ఉప్పలయ్య, రాయపురపు కొమురయ్య, కొత్తూరి ఏసుబు, కుమార్,గుండెకారి బాబురావు, చిన్న మహేందర్, ఆనందం కుమారస్వామి, మల్లయ్య,పోచమ్మ ,ప్రమీల, ఎల్లమ్మ, ఫాతిమా, అమ్మాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించాలి

- నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నా

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ పద్ధతిన వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారని గత చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరందరినీ వెంటనే పర్మనెంట్ చేయాలని ఎన్ హెచ్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో కోఠి లోని కమిషనర్ కార్యాలయం ముందు 100 మంది కార్మికులతో ధర్నను నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ, రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల ందరిని గవర్నమెంట్ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు విడుదల చేసిన 510 జీవో ద్వారా వీరికి తీవ్ర నష్టం జరిగిందని, చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం అందరికీ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు




వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. ఎన్ హెచ్ ఎం స్కీములో పనిచేస్తున్న డాక్టర్లను ఏ మాదిరిగా రెగ్యులరైజ్ చేశారో అదే మాదిరిగా మిగతా ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరిని కూడా క్రమబద్ధీకరించాలని లేనిపక్షంలో రాబోవు రోజులు సమ్మెతో సహా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి నట్లు వారు హెచ్చరించారు, పి.ఆర్.సీ ఏరియర్స్ 7 నెలలు కొత్త బడ్జెట్ లో రిలీజ్ చేయాలని రామా రాజేష్ కన్నా వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కోరారు, తదుపరి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో ఐ.ఏ.ఎస్. ఆర్.వి కర్ణన్ ఇచ్చారు. కమిషనర్ ఆర్వి.కర్ణన్ మాట్లాడుతూ మొన్న స్టాఫ్ నర్సలకు ,ల్యాబ్ టెక్నిషన్లకు, ఏఎన్ఎమ్‌లకు 14వ తారీకు వీరికి వేతనాలు ఒక నెల పడ్డాయని,మిగతా ఉద్యోగులకు ఒక నెల వేతనం మంగళవారం లోపు అనగా 20 ఫిబ్రవరి 2024పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల సుబ్రమణ్యం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్లు దుర్గా , ఎల్ స్వప్న, సరికొండ సురేష్ గౌడ్,మధు, హన్మంత్, శిరీష, వసుంధర,అశ్విని, నీరజ, లక్ష్మి, విజయ, కేతన్, డిప్యూటీ సెక్రటరీ బాపు యాదవ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ మురళి, సుమన్, ఉప్పలయ్య , స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సంపత్ కుమార్ , ఓ సందీప్ కుమార్, నరసింహ, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ రవీందర్ ,డాక్టర్ దుర్గాప్రసాద్ , డాక్టర్ కుమార్, పృధ్వి , అనూష , లలిత, సురేష్, పావని, సునీత , అనిత , సాగర్. శ్రీమణి జైపాల్ , లలిత , లోకేష్ , ఉమా , సరస్వతి, జ్యోతి, రవీందర్, ఆయుష్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, సావిత్రి , అజ్మత్ , జోగలక్ష్మి , ఎమ్మె. ఎల్ హెచ్ .పి .డాక్టర్స్ సాబా , సెకండ్ ఏఎన్ఎంలు కాంటి జెంట్ వర్కర్లు, సపోర్టింగ్ స్టాఫ్, టిబి వింగ్ తదితరులు పాల్గొన్నారు.